WWW.TELUGUJYOTHIDAILY. IN
www.epaperteluguiyothidaily. in
PRGI NO TGTEL/25/A2223

TJ99 అనుక్షణం జనం కోసం NEWS

# తెలుగు జ్యోతి

అనుక్షణం జనం కోసం
జాతీయ దినపత్రిక

విలేకరులు కావలెను
ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ..
అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న
తెలుగు జ్యోతి న్యూస్ తెలుగు
నపత్రికలో పనిచేయుటకు అనుభవం,
ఆసక్తి గల వారికి అవకాశం కలదు.
కలిగినవారు సంప్రంచగలరు
సెల్ : 97009 59506

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి: 02 | సంచిక: 90 | ఎడిటర్ : దువ్వల శేఖర్ యాదవ్ | సోమవారం 10 ఆగస్టు 2026 | పేజీలు : 6 | వెల : 4-00

PUBLISHED FROM : HYDERABAD, CIRCULATED TO HYDERABAD, WARANGAL,NALGONDA, KHAMMAM,RANGAREDDY, KARIMNAGAR, AMARAVATI,KADAPA,SRIKAKULAM



- 'హర్ ఘర్ తిరంగా'లో ఉత్సాహంగా పాల్గొనండి
- దేశ ప్రజలకు ప్రధాని మోదీ పిలుపు
- హర్ ఘర్ తిరంగా క్యాంపెయిన్‌లో ప్రజలు ఉత్సాహంగా పాల్గొనాలని పిలుపునిచ్చిన మోదీ
- ఆగస్ట్ 9 నుంచి 17 వరకు దేశవ్యాప్తంగా వివిధ కార్యక్రమాలు
- వందేమాతరం 150వ వార్షికోత్సవం సందర్భంగా ఈసారి మరింత ప్రత్యేకం



# దేశవ్యాప్తంగా విస్తృతంగా తిరంగా యాత్రలు

## పెద్ది లేడని బాధపడొద్దు..
# పెద్దన్నగా నేనున్నా



- నల్లబెల్లిలో సుదర్శన్‌రెడ్డి దశదిన కర్మకు హాజరైన కేసీఆర్
- ఆత్మీయుడి కుటుంబాన్ని ఓదార్చుతూ భావోద్వేగానికి గురైన మాజీ సీఎం
- 'పెద్ది భౌతికంగా మన మధ్య లేకపోయినా ఎలాంటి ఆందోళన చెందొద్దు.. ధైర్యం కోల్పోవద్దు
- కుటుంబానికి పెద్దదిక్కుగా నేనున్నా. పార్టీ అండగా ఉంటుంది

వరంగల్

తెలంగాణ ఉద్యమకారుడు, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి లేరన్న వాస్తవాన్ని జీర్ణించుకోలేక బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. ఆత్మీయుడి కుటుంబాన్ని పరామర్శించేందుకు ఆదివారం ఎర్రవెల్లి ఫాంహౌస్ నుంచి వరంగల్ జిల్లా నల్లబెల్లికి మధ్యాహ్నం 3.50 గంటలకు వచ్చారు. తొలుత పెద్ది చిత్రపటానికి నివాళు లర్పించారు. అనంతరం పెద్ది భార్య స్వప్న, పిల్లలు, తల్లి అమృతమ్మ, అన్నదమ్ములు, ఇతర కుటుంబ సభ్యులను ఓదార్చారు. పిల్లలను అక్కున చేర్చుకుని కాసేపు - మిగతా7లో



## యువతకు ఐవైసి ఎప్పుడూ తోడుంటుంది

- 'ఏదో ఒకరోజు అమిత్ షా సమాధానం చెప్పక తప్పదు
- రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు
- కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పందించకపోవటాన్ని తప్పుపట్టిన రాహుల్
- విద్యార్థుల ప్రతిధ్వని కార్యక్రమంలో ఓ విద్యార్థి ఆవేదనను పంచుకున్న కాంగ్రెస్ అగ్రనేత

# నేడే ఆఖరు

## ఎన్యూమరేషన్ ఫారాలను బీఎల్ఓలకు సమర్పించడానికి గడువు నేటితోనే ముగియనుంది

- రాత్రి 12 గంటల వరకు ఎన్యూమరేషన్ ఫారాలు తీసుకోవాలని బీఎల్ఓలకు ఆదేశం
- ఫారం ఇవ్వకుంటే ముసాయిదా ఓటర్ల జాబితాలో పేరు తొలగింపు
- భవిష్యత్తులో పోరులకు కీలకంగా మారనున్న సర్--2026 జాబితా
- తుది జాబితాలో పేరు లేకుంటే భవిష్యత్తులో చిక్కులు
- మళ్లీ కొత్త ఓటరుగా దరఖాస్తు చేసుకోవాలంటే తిప్పలు



హైదరాబాద్

ఓటర్ల జాబితా ప్రత్యేక విస్తృత సవరణ (సర్)-2026 కార్యక్రమంలో భాగంగా మీ ఎన్యూమరేషన్ ఫారాన్ని పూరించి మీ ప్రాంత బూత్ స్థాయి అధికారి (బీఎల్ఓ)కి ఇంకా సమర్పించలేదా? అయితే త్వరపడండి. పూ రించిన ఎన్యూమరేషన్ ఫారాలను బీఎల్ఓల కు సమర్పించడానికి గడువు నేటితోనే ముగియనుంది. ఫారం ఇవ్వకుంటే ఈ నెల 17న ప్రచురించనున్న సర్ ముసాయిదా ఓటర్ల జాబితాలో మీ పేరును తొలగించ నున్నారు. ఒకవేళ ముసాయిదా జాబితాలో పేరు తొలగిస్తే మళ్లీ కొత్తగా ఓటరుగా నమోదు కావడానికి ఫారం--6 దరఖాస్తు చేసుకోక తప్పదు. దీనికితోడు సర్--2002 ఓటర్ల జాబితాలో ఉన్న మీ ఓటు లేదా మీ బంధువుల ఓట్ల వివరాలను స్వీయధ్రువీకరణ ఫారంలో నింపి ఇవ్వాల్సి ఉంటుంది. సర్ షెడ్యూల్ ప్రకారం ఆగస్టు 17 నుంచి సెప్టెంబర్ మధ్య కాలంలో కొత్త ఓటర్ల నమోదుకు దరఖాస్తుతోపాటు - మిగతా7లో

## బోనమెత్తిన
# పాతబస్తీ




- కన్నుల పండువగా లాల్‌దర్వాజా బోనాలు
- మొదటి బోనం సమర్పించిన దేవేందర్ గౌడ్ కుటుంబం
- పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రి పొన్నం ప్రభాకర్,పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్
- బంగారు బోనమెత్తిన కొండా సురేఖ.. అలరించిన పోతరాజులు

చాంద్రాయణగుట్ట

లాల్‌దర్వాజా సింహవాహిని మహంకాళి అమ్మవారి 118వ బోనాల జాతర ఉత్సవాలు ఆదివారం కనుల పండువగా కొనసాగాయి. మహిళా భక్తులు సంప్రదాయ వస్త్రధారణతో బోనాలను తీసుకురాగా....యువకులు పోతరాజు వేషధారణలో భక్తులను విశేషంగా అలరించారు. శివసత్తుల చిందులతో ఆ ప్రాంతమంతా మార్మోగింది. జోగినీలు మెట్ల బోనాలతో నృత్యాలు చేస్తూ ముందుకు కదిలారు. తెల్లవారుజామున 3 గంటలకు జల్లి కడువా, 4 గంటలకు బలిహరణ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఉదయం 5.30 గంటలకు మాజీ మంత్రి టి.దేవేందర్ గౌడ్ - మిగతా7లో

## స్వాతంత్ర్య పోరాటానికి 'క్విట్ ఇండియా' కొత్త శక్తినిచ్చింది

- క్విట్ ఇండియా ఉద్యమం స్వాతంత్ర్య పోరాటానికి కొత్త ఊపునిచ్చిందన్న ప్రధాని
- ఉద్యమకారుల ధైర్యసాహసాలు, త్యాగాలు తరతరాలకు స్ఫూర్తిదాయకమని వ్యాఖ్య
- 'డూ ఆర్ డై' సంకల్పాన్ని దేశప్రజల్లో నింపిందని గుర్తు చేసుకున్న అమిత్ షా
- ఉద్యమకారులకు నివాళులర్పించిన ప్రధాని, కేంద్ర హోంమంత్రి, యూపీ సీఎం



- పాకిస్థాన్ పాలకులపై స్థానికుల ఆగ్రహం
- ఉగ్రమూకల మనుగడ ఇక కష్టమేనా!
- పీఓకేలో ఇస్లామాబాద్ పాలకుల ఏకపక్ష విధానాలు
- స్థానిక ఆకాంక్షల అణచివేత, జమ్మూకశ్మీర్ వలసదారుల రాజకీయ ఆధిపత్యంపై దశాబ్దాలుగా గూడుకట్టుకున్న అసంతృప్తి
- ప్రస్తుతం హింసాత్మక నిరసనలు, తిరుగుబాటు

# పీఓకేలో మారుతున్న సమీకరణాలు



# .అమ్మవారి దయతో పట్టణ ప్రజలు సుభిక్షంగా ఉండాలి.



.శ్రీకోట మైసమ్మకు నిష్టతో బోనం ఎక్కించిన భక్తులు.
.ఆలయ నిర్మాణ దాత,చైర్మన్ గూడూరు పెంటయ్య గౌడ్.

నాగారం ఆగస్టు 9:(తెలుగుజ్యోతి)



తెలంగాణ సాంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే పవిత్రమైన బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారని కోట మైసమ్మ ఆలయ నిర్మాణ దాత ఆలయ చైర్మన్ గూడూరు పెట్టే గౌడ్ అన్నారు.నాగారం డివిజన్ ఓల్డ్ విలేజ్ పరిధిలోని శ్రీకోట మైసమ్మ ఆలయం భక్తుల బోనాలతో కిటకిటలాడింది.భక్తులు శివసత్తుల మధ్య నిష్టతో అమ్మవారికి బోనం నైవేద్యంగా ఎక్కించి మొక్కులు తీర్చుకున్నారు.ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ గూడూరు పెంటయ్య గౌడ్ మాట్లాడుతూ శ్రీకోట మైసమ్మ కటాక్షంతో పట్టణ ప్రజలు సుభిక్షంగా ఉండాలని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గూడూరు కృష్ణగౌడ్, గూడూరు అశోక్ గౌడ్, గూడూరు శ్రీనివాస్ గౌడ్, గూడూరు ఆంజనేయులు గౌడ్,గూడూరు చక్రపాణి గౌడ్,గూడూరు రమేష్ గౌడ్,గూడూరు మహేష్ గౌడ్,గూడూరు సతీష్ గౌడ్,గూడూరు అవినాష్ గౌడ్,గూడూరు నితీష్ గౌడ్,గూడూరు అభిరామ్ గౌడ్,రాంపల్లి సంపత్ గౌడ్,గూడూరు కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సూపర్ స్టార్ స్ఫూర్తితో.. బోనకల్ శాంతి నిలయం లో ఐదేళ్లుగా రీల్ టూ రియల్ హీరో అభిమానుల అన్నదానం!..

**మానవసేవే మాధవ సేవ.. మహేష్ బాబు పుట్టినరోజు వేడుకల్లో పోలంపల్లి అభిమానుల సత్కార్యం!..**

బోనకల్,ఖమ్మం జిల్లా ఆగస్టు 09,
తెలుగు జ్యోతి ప్రతినిధి:

సూపర్ స్టార్, సినీ హీరో మహేష్‌బాబు జన్మదిన వేడుకలను బోనకల్‌లోని శాంతినిలయం ఆశ్రమంలో పోలంపల్లి గ్రామానికి చెందిన మహేష్‌బాబు అభిమానుల ఆధ్వర్యంలో ఆదివారం అత్యంత వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆశ్రమంలోని చిన్నారుల సమక్షంలో కేక్ కట్ చేసి, అనంతరం వారికి అల్పాహారం, అన్నదానం అందజేశారు.?ఈ సందర్భంగా అభిమానులు మాట్లాడుతూ.. తమ అభిమాన కథానాయకుడు మహేష్‌బాబు కేవలం వెండితెరపైనే కాక, నిజ జీవితంలోనూ రియల్ హీరోగా కోట్లాదిమంది హృదయాల్లో నిలిచారని కొనియాడారు. “మానవ సేవే మాధవ సేవ” అనే స్ఫూర్తితో మహేష్ ఫౌండేషన్ ద్వారా వేలాది మంది పేద చిన్నారులకు ఉచితంగా గుండె





ఆపరేషన్లు చేయించడమే కాకుండా, తెలుగు రాష్ట్రాల్లోని రెండు గ్రామాలను దత్తత తీసుకుని అభివృద్ధి చేయడం మహేష్ బాబు గొప్పతనానికి నిదర్శనమని పేర్కొన్నారు.
?ఆయన సేవాభావాన్ని ఆదర్శంగా తీసుకుని గత ఐదేళ్లుగా బోనకల్ ప్రాంతంలో రక్తదానం, అన్నదానం వంటి పలు సామాజిక సేవా కార్యక్రమాలను క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ప్రతీ ఏటా శాంతినిలయం ఆశ్రమంలో చిన్నారుల మధ్య పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం ఎంతో సంతృప్తిని ఇస్తోందని ఆనందం వ్యక్తం చేశారు.?ఈ కార్యక్రమానికి సహకరించిన శాంతినిలయం ఆశ్రమ నిర్వాహకులకు, వేడుకల వార్తలను ప్రజల్లోకి తీసుకెళ్తున్న విలేకరులకు, మీడియా ప్రతినిధులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.?ఈ కార్యక్రమంలో మహేష్ బాబు అభిమానులు క్రాంతికుమార్, అనిల్‌కుమార్, రామారావు, చిన్న నాగుల్‌మీరా, శివ, జగదీశ్, నాగేంద్రబాబు, వంశీ, బుచ్చిబాబు, అశోక్, మహేష్ మాదుగుల, వంశీ దారెల్లి, నగేష్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మక్తగూడలో ఘనంగా పోచమ్మ--మైసమ్మ బోనాలు









**మక్తగూడ సర్పంచ్ బోకుల శ్రీరాములు**

షాద్ నగర్ ప్రతినిధి ఆగస్టు 9 (తెలుగు జ్యోతి న్యూస్):

ఆషాఢ మాస బోనాల ఉత్సవాల్లో భాగంగా కొత్తూరు మండలం మక్తగూడ గ్రామంలో పోచమ్మ, మైసమ్మ బోనాల ఉత్సవాలను ఆదివారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. మక్తగూడ సర్పంచ్ బోకుల శ్రీరాములు ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు పరిసర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు.ఈ సందర్భంగా సర్పంచ్ బోకుల శ్రీరాములు మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులు, దయ ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని, ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. గ్రామ ప్రజలు ఐకమత్యంతో, భక్తిశ్రద్ధలతో బోనాల వేడుకలను నిర్వహించడం అభినందనీయమన్నారు. బోనాల సందర్భంగా భక్తులు పోచమ్మ, మైసమ్మ అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి, బోనాలు సమర్పించి మొక్కుబడులు చెల్లించుకున్నారు. అనంతరం అమ్మవారి తీర్థప్రసాదాలను స్వీకరించారు. గ్రామంలో పండుగ వాతావరణం నెలకొనడంతో భక్తులు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాములు గౌడ్, మాజీ సర్పంచ్ కాట్నా రాజు, గ్రామ కమిటీ అధ్యక్షుడు దయ్యాల మల్లేష్, వార్డు సభ్యులు బోకుల రాజు, కట్న శ్రీనివాస్, దయ్యాల శ్రీను, కాట్న యశోద, కాసారం శ్రీను, టిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు దయ్యాల పాండు, గ్రామస్తులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# డబ్బాకుపల్లిలో ఘనంగా సొసైటీ అధ్యక్షుడు పెంట్యాల శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు!...





వత్సవాయి ఎన్టీఆర్ జిల్లా ఆగస్టు 09 తెలుగు జ్యోతి ప్రతినిధి:

వత్సవాయి మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు,డబ్బాకుపల్లి సొసైటీ అధ్యక్షులు శ్రీ పెంట్యాల శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహణ..ది. 8-8-2026 నా డబ్బాకుపల్లి గ్రామంలో, గ్రామ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో డబ్బాకుపల్లి సొసైటీ అధ్యక్షులు శ్రీ పెంట్యాల శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు అత్యంత ఘనంగా,ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి.ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు తో కలిసి వత్సవాయి మండల తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు దారేల్లి చిరంజీవి పాల్గొని శ్రీనివాసరావుకి శలువాతో సత్కరించి, కేక్ తినిపించి నిండు నూరేళ్ల జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, పార్టీ బలోపేతానికి, సొసైటీ ద్వారా రైతులకు మరియు ప్రజలకు నిరంతరం సేవలందిస్తున్న మన ప్రియతమ నాయకుడు శ్రీనివాసరావు ఎల్లప్పుడూ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని, ప్రజలకు మరిన్ని సేవలు అందించేలా భగవంతుడు ఆయనకు పరిపూర్ణ ఆశీస్సులు అందించాలని ఆకాంక్షించారు.ఈ వేడుకల్లో గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా రాగం నాగేందర్ యాదవ్ జన్మదిన వేడుకలు





**కొండాపూర్ ప్రభుత్వాస్పత్రిలో రోగులకు పండ్ల పంపిణీ**

తెలుగుజ్యోతి,శేరిలింగంపల్లి, ఆగస్టు 09 :

శేరిలింగంపల్లి తాజా మాజీ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ యువజన నాయకులు చింతకింది రవీందర్ గౌడ్, దేవులపల్లి శ్రీకాంత్ ఆధ్వర్యంలో మొదటగా రాగం నాగేందర్ యాదవ్ తో జన్మదిన కేకును కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. జన్మదినం సందర్భంగా కొండాపూర్ ప్రభుత్వాస్పత్రిలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజల గుండెల్లో నిలిచే నాయకుడు రాగం నాగేందర్ యాదవ్ అని అన్నారు. ప్రతీ సమస్యను తన సమస్యగా భావించి పరిష్కరించడంతో పాటు శేరిలింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ గా రెండు సార్లు గెలిచి అభివృద్ధి పథంలో తీసుకెళ్లారన్నారు. పేద ప్రజల అభ్యున్నతికి కృషి చేస్తూ అన్ని వర్గాల వారికి అండగా నిలుస్తున్నారన్నారు. ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. రాగం నాగేందర్ యాదవ్ ఎల్లప్పుడూ సుఖ సంతోషాలతో ఉండాలని అందరి ఆశీస్సులు ఉండేలా ప్రతి ఏటా పలు సామాజిక కార్యక్రమాలు చేపడుతున్నట్లు చెప్పారు.

# చేగూర్ సింగిల్ విండో చైర్మన్ పసుల బుచ్చయ్యకు ఘనంగా సన్మానించిన డాక్టర్ వెంకట్ రాజు గౌడ్

తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి ఆగస్టు 9



నందిగామ మండల పరిధిలోని చేగూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (సింగిల్ విండో) నూతన చైర్మన్‌గా ఎన్నికైన పసుల బుచ్చయ్యను డాక్టర్ వెంకట్ రాజు గౌడ్ ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా పసుల బుచ్చయ్యకు శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. అనంతరం డాక్టర్ వెంకట్ రాజు గౌడ్ మాట్లాడుతూ.. రైతుల సంక్షేమం, సహకార సంఘం అభివృద్ధి కోసం చైర్మన్ పసుల బుచ్చయ్య సమర్థవంతంగా పనిచేయాలని ఆకాంక్షించారు. రైతులకు అందుబాటులో ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో చేగుర్ గ్రామ సర్పంచ్ మంకాల శ్రీశైలం, ఉప సర్పంచ్ ఆవుల మంద శివశంకర్, నాయకులు, కార్యకర్తలు, సహకార సంఘం సభ్యులు పాల్గొని పసుల బుచ్చయ్యకు శుభాకాంక్షలు తెలిపారు.

# సరితకు ఆపన్నహస్తం.. మానవత్వం అండగా నిలవాలి!

- ఆరేళ్లుగా రెండు కిడ్నీల వైఫల్యంతో పోరాటం.. చివరకు నిమ్స్‌లో కిడ్నీ మార్పిడి
- మూడు నెలల వైద్య పర్యవేక్షణ.. ఖరీదైన మందులు, చికిత్సకు భారీ ఖర్చు.. దాతల కోసం కుటుంబం ఎదురుచూపు
- సరిత కోసం మరోసారి ముందుకొచ్చిన డా. మణి మణి ఆనంద్ కుమార్ మహబూబ్నగర్ తెలంగాణ శ్రీ లక్ష్మీ నారాయణ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు దాతలు, స్వచ్ఛంద సంస్థలు చేయూత అందించాలని విజ్ఞప్తి

హైదరాబాద్ ఆగస్టు 09( తెలుగు జ్యోతి ప్రతినిధి)

ఆమె పేరు సరిత. వయసులో చిన్నదే అయినా.. జీవితంలో ఎదురైన కష్టాలు మాత్రం ఎంతో పెద్దవి. ఆరేళ్లుగా రెండు కిడ్నీలు పనిచేయకపోవడంతో డయాలసిస్‌పై ఆధారపడి జీవిస్తున్న ఆమెకు ఇటీవల ఎట్టకేలకు ఓ కొత్త ఆశ లభించింది. హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో కిడ్నీ మార్పిడి చేయించుకునే అవకాశం వచ్చింది. ఒక దాత ద్వారా కిడ్నీ లభించడంతో వైద్యులు విజయవంతంగా శస్త్రచికిత్స చేసి కిడ్నీని అమర్చారు.కానీ కిడ్నీ మార్పిడి జరిగిందనే ఆనందం కన్నా, ఇక ముందు చికిత్స ఎలా కొనసాగించాలి? ఖరీదైన మందులు, ఆసుపత్రి ఖర్చులు ఎలా భరించాలి? అనే ఆందోళనే కుటుంబాన్ని వెంటాడుతోంది. వైద్యుల పర్యవేక్షణలో మరో మూడు నెలల పాటు ఆసుపత్రిలో ఉండాల్సిన పరిస్థితి ఉండటంతో భారీగా ఖర్చు అవుతుందని వైద్యులు సూచించారు. మొత్తం చికిత్స, మందులు, ఇతర అవసరాల కోసం సుమారు రూ.10 లక్షల వరకు అవసరం ఉందని కుటుంబ సభ్యులు చెబుతున్నారు. అప్పరాల నుంచి హైదరాబాద్ వరకు.. సరిత పోరాటం వనపర్తి జిల్లా కొత్తకోట మండలం అప్పరాల గ్రామానికి చెందిన తెలుగు బాల్రామ్, నాగమణెమ్మ దంపతులకు ఐదుగురు కుమార్తెలు. తమ పిల్లలను అల్లారుముద్దుగా పెంచిన తల్లిదండ్రులు వారికి చదువు చెప్పించారు. ఇద్దరు కుమార్తెలకు వివాహాలు జరిపించి అత్తారింటికి పంపించారు. మరో ముగ్గురుకుమార్తెలుచదువుకుంటూ ఉన్న సమయంలో ఆ కుటుంబంపై అనుకోని విషాదం విరుచుకుపడింది. 2021 ఫిబ్రవరిలో చేపల వేటకు వెళ్లిన బాల్రామ్‌కు వల చుట్టుకోవడంతో నీటిలో మునిగి మృతి చెందారు. దీంతో కుటుంబానికి పెద్ద దిక్కును కోల్పోయిన నాగమణెమ్మపై కుటుంబ బాధ్యత మొత్తం పడింది.భర్తను కోల్పోయిన కొద్దికాలానికే మరో పిడుగులాంటి వార్త ఆ కుటుంబాన్ని కుదిపేసింది.

**ఇంటర్మీడియట్ చదువుతున్న సమయంలోనే..**

2021 ఆగస్టులో, ఇంటర్మీడియట్ చదువుతున్న సరిత అనారోగ్యానికి గురైంది. ఆమెను ఆసుపత్రికి తీసుకెళ్లగా వైద్యులు పరీక్షలు నిర్వహించి రెండు మూత్రపిండాలు దెబ్బతిన్నాయని తెలిపారు.ఒక్కసారిగా ఆ కుటుంబ జీవితం తలకిందులైంది.ఒకవైపు భర్తను కోల్పోయిన బాధ.. మరోవైపు చదువుకోవాల్సిన వయసులో కుమార్తెకు తీవ్రమైన అనారోగ్యం.. చేతిలో సరిపడా డబ్బు లేకపోవడం.. అయినా తల్లి నాగమణెమ్మ మాత్రం కూతురిని కాపాడుకోవాలనే పట్టుదలతో అప్పులు, దాతల సహాయం, అందుబాటులో ఉన్న వనరులతో చికిత్స కొనసాగించింది.సరితను జీవన్‌దాన్ ట్రస్ట్‌లో కిడ్నీ కోసం రిజిస్టర్ చేయించారు. అప్పటి నుంచి డయాలసిస్ చేస్తూ జీవనాన్ని కొనసాగిస్తోంది. వారానికి రెండు రోజుల పాటు డయాలసిస్ చేయించుకుంటూ ఎన్నో బాధలను భరించింది.'అమ్మా.. నన్ను బతికించు' అనే వేడుకోలుసరిత పరిస్థితిపై పత్రికలు, మీడియా కథనాలు ప్రచురించడంతో విషయం పలువురి దృష్టికి వెళ్లింది.'అమ్మా.. నన్ను బతికించు' అనే శీర్షికతో వచ్చిన కథనం పలువురిని కదిలించింది. అనంతరం 'సరితను బతికించండి' అంటూ ప్రసారమైన కథనాలకు కూడా దాతలు స్పందించారు.ఆమెకు కిడ్నీ మార్పిడి చేయాల్సిన పరిస్థితి ఉందని, కుటుంబ ఆర్థిక పరిస్థితి సహకరించడం లేదని తెలుసుకున్న పలువురు దాతలు తమ వంతు సహాయాన్ని అందించడం ప్రారంభించారు.

**చివరకు దొరికిన కిడ్నీ.. కొత్త జీవితానికి అడుగు**

సుమారు పదిహేను రోజుల క్రితం నిమ్స్ ఆసుపత్రి నుంచి వైద్యులు కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి ఆసుపత్రికి రావాలని సూచించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. అయితే అప్పట్లో ఆర్థిక ఇబ్బందుల కారణంగా వెంటనే వెళ్లలేకపోయారు.తర్వాత మరో అవకాశం రావడంతో ఆసుపత్రికి వెళ్లారు. వైద్యులు పరీక్షలు నిర్వహించి కిడ్నీ మార్పిడికి అవసరమైన ప్రక్రియను ప్రారంభించారు. దేవుని దయతో ఒక కిడ్నీ దాత లభించడంతో సరితకు శస్త్రచికిత్స నిర్వహించి విజయవంతంగా కిడ్నీని అమర్చారు.ఆరేళ్లుగా డయాలసిస్‌తో సాగిన పోరాటంలో ఇదొక కీలక మలుపు.కానీ పోరాటం ఇంకా ముగియలేదు.. కిడ్నీ మార్పిడి జరిగిందని ఊపిరి పీల్చుకునేలోపే కుటుంబానికి మరో ఆందోళన ఎదురైంది. కిడ్నీ మార్పిడి అనంతరం శరీరం కొత్త కిడ్నీని తిరస్కరించకుండా ఉండేందుకు ఖరీదైన మందులు, నిరంతర వైద్య పర్యవేక్షణ అవసరం. సరిత ప్రస్తుతం సుమారు మూడు నెలల పాటు వైద్యుల పర్యవేక్షణలో ఉండాల్సిన పరిస్థితి ఉందని కుటుంబ సభ్యులు చెబుతున్నారు.మందులు, వైద్య పరీక్షలు, ఆసుపత్రి ఖర్చులు, ఇతర అవసరాలకు భారీగా డబ్బు అవసరం. సుమారు రూ.10 లక్షల వరకు ఖర్చు అవుతుందని కుటుంబం అంచనా వేస్తోంది.ఇప్పటికే ఆర్థికంగా తీవ్ర ఇబ్బందుల్లో ఉన్న నాగమణెమ్మకు ఈ మొత్తం ఎక్కడి నుంచి సమకూర్చుకోవాలో తెలియని పరిస్థితి. దాతల స్పందన.. క్రమంగా పెరుగుతున్న చేయూత సరిత పరిస్థితిపై వచ్చిన కథనాలకు స్పందించిన పలువురు దాతలు ఇప్పటికే ఆర్థిక సహాయం అందించారు.ఏపీలోని



బాధితురాలు సరితకు నగదు అందిస్తున్న ట్రస్టు నిర్వాహకులు ఆనంద్‌కుమార్




ప్రకాశం జిల్లాకు చెందిన శ్రీ సాయిరాం ట్రస్ట్ నిర్వాహకులు రూ.5 వేలు, రాజమండ్రికి చెందిన వాసుదేవరావు రూ.5 వేలు, మరో దాత మహాకుమార్ రూ.18 వేలు అందించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.అదేవిధంగా కొత్తకోట మహిళా సమాఖ్య ఏపీఎం శ్రీనివాసులు, బుక్కీపర్స్ కలిసి రూ.13 వేలు అందించారు. మదనాపురం కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు సురేష్ కుమార్, సదానందం రూ.5 వేలు, కె.రాములు రూ.2 వేలు, సురేష్ గౌడ్ రూ.1,000, రాజు రూ.1,000, రాము రూ.1,000తో పాటు ఆనంద్ కుమార్, ముక్తార్, రఘురాముడు, శ్రీలక్ష్మి తదితరులు తమ వంతు సాయం అందించారు. దాతల ద్వారా ఇప్పటివరకు సుమారు రూ.48 వేల వరకు నగదు సహాయం అందినట్లు వివరించారు. ఈ సహాయం కుటుంబానికి ఎంతో ఊరటనిచ్చినా, ముందున్న వైద్య ఖర్చులతో పోలిస్తే ఇంకా భారీ మొత్తం అవసరమవుతోంది.సరిత కోసం మరోసారి ముందుకొచ్చిన డాక్టర్ మణి మణి ఆనంద్ కుమార్ సరిత కుటుంబానికి ఇలాంటి కష్టకాలంలో మానవతా దృక్పథంతో అండగా నిలిచిన వారిలో డాక్టర్ మణి మణి ఆనంద్ కుమార్, మహబూబ్‌నగర్, తెలంగాణకు చెందిన శ్రీ లక్ష్మీనారాయణ స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు కూడా ఉన్నారు. రక్తదాతగా, అన్నదాతగా, సామాజిక సేవా కార్యకర్తగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న డాక్టర్ మనిమణి ఆనంద్ కుమార్‌కు సరిత కుటుంబ పరిస్థితి గతంలోనే తెలిసింది. 2022లోనే సరిత అనారోగ్య సమస్య తన దృష్టికి వచ్చిందని, అప్పట్లో బంధువులు, మిత్రులు, స్వచ్ఛంద సేవా సంస్థల సహకారంతో తాను కూడా భాగస్వామిగా నిలిచి సుమారు రూ.లక్ష వరకు వైద్య ఖర్చుల కోసం సహాయం అందించినట్లు తెలిపారు.ఇప్పుడు సరితకు కిడ్నీ మార్పిడి జరిగి, ఆమె జీవితానికి కొత్త అవకాశం వచ్చిన నేపథ్యంలో మరోసారి సమాజం ముందుకు రావాలని ఆయన విజ్ఞప్తి చేస్తున్నారు."మన చిన్న సహాయం.. ఆమె ప్రపంచాన్ని మార్చగలదు"డాక్టర్ మణి మణి ఆనంద్ కుమార్ మాట్లాడుతూ.."మనకు ప్రతిరోజూ ఎన్నో ఖర్చులు ఉంటాయి. మన జీవితంలో చిన్న మొత్తంగా కనిపించే సహాయం, సరితలాంటి వారికి మాత్రం జీవితాన్ని నిలబెట్టే అండగా మారుతుంది. మనం చేసే చిన్న సహాయంతో ప్రపంచం మొత్తం మారకపోవచ్చు. కానీ సహాయం పొందిన వారి ప్రపంచం మాత్రం కచ్చితంగా మారుతుంది. వారి కళ్లల్లో కనిపించే ఆనందం మనకు ఎంతో సంతృప్తిని ఇస్తుంది" అని పేర్కొన్నారు. సరిత చికిత్స కోసం ప్రతి ఒక్కరూ తమకు తోచినంత సహాయం చేయాలని ఆయన కోరారు."నేను కూడా ఈ సేవా కార్యక్రమంలో భాగస్వామిగా ఉండి నాకు తోచిన సహాయం చేస్తాను. మీరు కూడా భాగస్వాములై ఆ అమ్మాయి నిండు జీవితాన్ని కాపాడేందుకు ముందుకు రండి. ఒకరి ప్రాణాన్ని కాపాడటం కంటే గొప్ప మానవ సేవ మరొకటి లేదు" అని ఆయన విజ్ఞప్తి చేశారు.

తల్లి కళ్లలో ఒక్కటే ఆశ..సరిత తల్లి నాగమణెమ్మ కళ్లలో ఇప్పుడు ఒక్కటే ఆశ ఉంది --- తన కూతురు ఆరోగ్యంగా ఇంటికి తిరిగి రావాలి.భర్తను కోల్పోయి కుటుంబాన్ని నడిపిస్తూ, కుమార్తె అనారోగ్యంతో ఆరేళ్లుగా పోరాడుతూ వచ్చిన ఆమెకు ఇప్పుడు సమాజం నుంచి లభించే ప్రతి చేయూత ఎంతో విలువైనది.కిడ్నీ మార్పిడి జరిగి సరిత జీవితంలో కొత్త అధ్యాయం మొదలైంది. అయితే ఆ అధ్యాయం సాఫీగా కొనసాగాలంటే ప్రస్తుతం సమాజం చేయూత అవసరం.

**ముందుకు రావాల్సిన సమయం ఇదే..సరిత కథ కేవలం ఒక కుటుంబం ఎదుర్కొంటున్న కష్టగాథ మాత్రమే కాదు. కష్టాల్లో ఉన్న ఒక మనిషికి సమాజం ఎలా అండగా నిలబడగలదో చూపించే మానవీయ కథ.**

ఆరేళ్లుగా డయాలసిస్‌తో పోరాడిన సరితకు చివరకు కిడ్నీ దొరికింది. వైద్యులు విజయవంతంగా కిడ్నీని అమర్చారు. ఇప్పుడు ఆమెకు కావాల్సింది మందులు, వైద్య పర్యవేక్షణ, ఆర్థిక భరోసా.రూ.10 లక్షల వరకు అవసరమని చెబుతున్న ఈ కుటుంబానికి ఒక్కరి వల్ల మొత్తం భారం మోయడం కష్టమే. కానీ వంద మంది ఒక్కో చేయి అందిస్తే.. ఆ కుటుంబానికి భారీ అండ లభిస్తుంది. అందుకే దాతలు, స్వచ్ఛంద సంస్థలు, సేవా సంఘాలు, వ్యాపారవేత్తలు, ప్రజాప్రతినిధులు, మానవతావాదులు తమకు తోచినంత సహాయం చేసి సరిత జీవితాన్ని నిలబెట్టాలని విజ్ఞప్తి.ఒక కిడ్నీ ఆమెకు జీవితం ఇచ్చింది..ఇప్పుడు మన చేయూత ఆమె జీవితాన్ని నిలబెట్టాలి."సరితబ్రతకాలనికోరుకుంటోంది..

ఆమె తల్లి తన కూతురిని ఆరోగ్యంగా చూడాలని కోరుకుంటోంది..మనమంతా కలిసి ఆ తల్లి కలను నిజం చేద్దాం."మానవత్వమే మహా దానంసరిత కోసం ఇప్పటికే స్పందించిన ప్రతి దాతకు, స్వచ్ఛంద సంస్థలకు, మీడియా సంస్థలకు, సామాజిక సేవా కార్యకర్తలకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. మరింత మంది దాతలు ముందుకు వచ్చి ఈ సేవా కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరుతున్నారు.డా.మణిమణి ఆనంద్ కుమార్ వంటి సేవా కార్యకర్తలు ముందుకు వచ్చి చేస్తున్న సహకారం మరింత మందికి స్ఫూర్తిగా నిలవాలని, సరిత పూర్తిగా కోలుకుని ఆరోగ్యంగా తన కుటుంబంతో కలిసి సాధారణ జీవితాన్ని గడపాలని ప్రతి ఒక్కరూ ఆకాంక్షిస్తున్నారు.ఒక చిన్న సహాయం.. ఒక పెద్ద ఆశ. ఒక చేయూత.. ఒక నిండు జీవితం.సరితను కాపాడుదాం.. మానవత్వాన్ని చాటుదాం. సంప్రదించాల్సిన వారు ఈ నెంబర్ కి డయల్ చెయ్యగలరు ఫోన్ 9014956080 దాతలు సహాయం అందించవలసిందిగా సరిత కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు నిమ్స్ హాస్పటల్ పంజాగుట్ట హైదరాబాద్. 9014956080

## ఘనంగా మాజీ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ జన్మదిన వేడుకలు





**భారీగా తరలివచ్చిన అభిమానులు**

తెలుగుజ్యోతి, శేరిలింగంపల్లి, ఆగస్టు 09 :

శేరిలింగంపల్లి మాజీ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి శాసనసభ్యుడు అరెకపూడి గాంధీ శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మాజీ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ కార్యకర్తలు, అభిమానులు జన్మదినాన్ని పురస్కరించుకొని బోనాల పండుగ సందర్భంగా పలు ఆలయాల వద్ద భక్తులకు పళ్ళు, ఆహారాన్ని అందజేశారు.తారానగర్ శ్రీశ్రీశ్రీ తుల్జాభవాని అమ్మవారి ఆలయంలో బోనాల పండుగను పురస్కరించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు అందుకున్నారు మాజీ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. తారానగర్ వాసులు, గోపినగర్, నెహ్రూనగర్ తదితర కాలనీ వాసులు జన్మదిన వేడుకలు ఘనంగా జరిపారు.అనంతరం ఎంఐజి శ్రీ ఎల్లమ్మ ఆలయంలో మాజీ స్టేట్ సోషల్ వెల్ఫేర్ బోర్డు చైర్ పర్సన్ రాగం సుజాత యాదవ్ సహకారంతో ఎంతో వైభవంగా అలంకరించిన ఆలయంలో మాజీ కార్పొరేటర్ ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. రాజీవ్ గృహకల్పలో కాలనీవాసుల ఆధ్వర్యంలో వేద పండితుల మంత్రోచ్ఛరణలతో పూర్ణకుంభం, సన్నాయి మేళాలు, భాణాసంచా పేలుస్తూ మాజీ కార్పొరేటర్‌కు ఘనంగా స్వాగతం పలికారు. ఏర్పాటు చేసిన బర్త్‌డే కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఆర్జికే ఆలయంలో అమ్మవారి ఆశీస్సులు అందుకున్నారు. హుడా ట్రేడ్ సెంటర్ రామాలయం వద్ద భద్ర ఖాళీ మాత ఆశీస్సులు పొందుతూ శ్రీరామచంద్రమూర్తి సమక్షంలో కాలనీవాసులు ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు. చందానగర్ వేమూకుంట అమ్మవారి ఆలయంలో మాజీ కౌన్సిలర్ రవీందర్ రావు ఆహ్వానం మేరకు అమ్మవారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా డివిజన్ పరిధిలోని సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మాజీ కార్పొరేటర్‌ను కలిసి పూలమాలలు, శాలువాలతో సన్మానించి బర్త్‌డే కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. పలువురు మాజీ కార్పొరేటర్ సేవలను కొనియాడుతూ ఆయన ఆయురారోగ్యాలతో సుదీర్ఘ ప్రజాసేవ కొనసాగాలని ఆకాంక్షించారు.మాజీ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతికి ప్రతీక అయిన బోనాల పండుగను ప్రతి ఒక్కరూ భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని అన్నారు. అమ్మవారి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. డివిజన్‌లో బోనాల వేడుకలు ఎటువంటి ఇబ్బంది లేకుండా జరిగేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు.మాజీ కార్పొరేటర్ అందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ ప్రజాసేవే తన లక్ష్యమని, ప్రజల ఆశీస్సులతో డివిజన్ అభివృద్ధికి మరింత కృషి చేస్తానని తెలిపారు.

## ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కి ఆంబటి ప్రభాకర్ ప్రత్యేక కృతజ్ఞతలు

షాద్‌నగర్, ఆగస్టు 9 (తెలుగు జ్యోతి):

మేకగూడ సింగిల్ విండో చైర్మన్ అంబటి ప్రభాకర్ కి పదవి తనకు అప్పగించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాపరెడ్డి, మాజీ జెడ్పీటీసీ శ్యాంసుందర్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డికి ఆంబటి ప్రభాకర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# మక్తగూడలో వెలుగులు పంచిన మధుసూదన్ రెడ్డి



కొత్తూరు మాజీ ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి సహకారంతో గూడూరు ఉమ్మడి గ్రామాలలో తన సొంత ఖర్చుతో 10 ఐమాక్స్ లైట్లు ఏర్పాటు చేశారు.





సొంత నిధులతో ఐమాక్స్ లైట్లు ఏర్పాటు చేసి ప్రారంభం
గూడూరు ఉమ్మడి గ్రామాలకూ వెలుగులు.. త్వరలో పలు గ్రామాలకు ఐమాక్స్ లైట్లు
"ప్రజల భద్రత, సౌకర్యమే నా లక్ష్యం" --
కొత్తూరు మాజీ ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి

తెలుగు జ్యోతి న్యూస్ । షాద్‌నగర్ ప్రతినిధి । ఆగస్టు 9

కొత్తూరు మండలంలోని మక్తగూడ గ్రామంలో చీకటిని పారద్రోలి వెలుగులు నింపే కార్యక్రమానికి మాజీ ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి శ్రీకారం చుట్టారు. గ్రామ ప్రజలకు రాత్రి వేళల్లో మెరుగైన వెలుతురు అందించడంతో పాటు, సురక్షితమైన రాకపోకలకు మార్గం సుగమం చేయాలనే ఉద్దేశంతో సొంత నిధులతో ఏర్పాటు చేసిన ఐమాక్స్ లైట్లను ఆదివారం ఘనంగా ప్రారంభించారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో తన వంతు సహకారం ఎప్పటికీ కొనసాగుతుందని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు.చీకటి ప్రాంతాలకు వెలుగు.. ప్రజలకు భద్రత మక్తగూడ గ్రామంలో రాత్రి వేళల్లో ప్రధాన రహదారులు, కూడళ్లు, ప్రజలు ఎక్కువగా రాకపోకలు సాగించే ప్రాంతాల్లో వెలుతురు కొరత ఉండటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గుర్తించిన మధుసూదన్ రెడ్డి, సమస్య పరిష్కారానికి ముందుకు వచ్చారు. ప్రభుత్వ నిధుల కోసం ఎదురుచూడకుండా తన సొంత నిధులతో ఐమాక్స్ లైటింగ్ ఏర్పాటు చేసి గ్రామానికి వెలుగులు తీసుకువచ్చారు.ఐమాక్స్ లైట్లు ప్రారంభం కావడంతో గ్రామంలోని పలు ప్రాంతాలు విద్యుత్ వెలుగులతో కాంతులీనాయి. రాత్రి వేళల్లో ఇళ్లకు చేరుకునే ప్రజలు, విధులు ముగించుకుని తిరిగి వచ్చే కార్మికులు, విద్యార్థులు, మహిళలు, వృద్ధులకు ఈ లైటింగ్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని గ్రామస్తులు తెలిపారు. వెలుతురు పెరగడంతో రాకపోకలకు సౌలభ్యంతో పాటు గ్రామంలో భద్రతా భావన కూడా పెరిగిందని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

**"ప్రజలకు ఉపయోగపడే పనులే నిజమైన అభివృద్ధి"**

ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి అంటే కేవలం భారీ పనులు చేపట్టడం మాత్రమే కాదని, ప్రజలు ప్రతిరోజూ ఎదుర్కొనే సమస్యలను గుర్తించి వాటికి పరిష్కారం చూపడమే అసలైన అభివృద్ధి అని అన్నారు. గ్రామ ప్రజల అవసరాలను గుర్తించి తన వంతు సహకారం అందించేందుకు ఎప్పుడూ ముందుంటానని తెలిపారు. మక్తగూడలో రాత్రి వేళల్లో ప్రజలకు వెలుతురు సమస్య లేకుండా చేయాలనే ఉద్దేశంతో ఐమాక్స్ లైట్లు ఏర్పాటు చేసినట్లు చెప్పారు.
ప్రజల భద్రత, సౌకర్యం విషయంలో ఎక్కడ అవసరం ఉంటే అక్కడ తన సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నానని మధుసూదన్ రెడ్డి స్పష్టం చేశారు.

గూడూరు ఉమ్మడి గ్రామాలకు వెలుగుల హామీ మక్తగూడలో ఐమాక్స్ లైట్ల ఏర్పాటు తన కార్యక్రమాలకు ముగింపు కాదని, ఇది ప్రారంభం మాత్రమేనని మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. గూడూరు ఉమ్మడి గ్రామ పరిధిలోని మక్తగూడ, మల్లాపూర్ తండా, రాక్యా తండా, గుడి తండా, పెద్దగుట్ట తండా, మల్లాపూర్, రెడ్డిపాలెం తదితర గ్రామాల్లో అవసరమైన ప్రాంతాలను గుర్తించి ఐమాక్స్ లైట్లు ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. గ్రామాల్లో ప్రధాన కూడళ్లు, రహదారులు, ప్రజలు ఎక్కువగా సంచరించే ప్రాంతాలను గుర్తించి దశలవారీగా లైటింగ్ సదుపాయాన్ని కల్పిస్తామని తెలిపారు.

**మండలంలోని మరిన్ని గ్రామాలకూ ఐమాక్స్ లైట్లు**

కొత్తూరు మండలంలోని పలు గ్రామాల్లో కూడా అవసరమైన చోట్ల ఐమాక్స్ లైట్లు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటానని మధుసూదన్ రెడ్డి వెల్లడించారు. గ్రామ ప్రజలు రాత్రి వేళల్లో చీకటి కారణంగా ఇబ్బందులు పడకూడదన్నదే తన ప్రధాన ఉద్దేశమని చెప్పారు."గ్రామానికి వెలుగు వస్తే ప్రజలకు భద్రత వస్తుంది.. ప్రజలకు భద్రత ఉంటే గ్రామం అభివృద్ధి వైపు అడుగులు వేస్తుంది" అనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్లు తెలిపారు.

**మహిళలు, విద్యార్థులు, వృద్ధులకు ప్రత్యేక ప్రయోజనం**

గ్రామాల్లో సరైన లైటింగ్ ఉండటం వల్ల రాత్రి వేళల్లో ప్రజలకు అనేక ఇబ్బందులు తగ్గుతాయని స్థానికులు తెలిపారు. ముఖ్యంగా మహిళలు, విద్యార్థులు, వృద్ధులు రాత్రి సమయాల్లో రాకపోకలు సాగించే సమయంలో ఐమాక్స్ లైట్లు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. రాత్రి విధులు ముగించుకుని ఇళ్లకు వెళ్లే కార్మికులు, వ్యాపారులు, అత్యవసర పనుల కోసం బయటకు వచ్చే ప్రజలకు కూడా ఈ లైటింగ్ ఎంతో సౌకర్యంగా ఉంటుందని పేర్కొన్నారు.

**సొంత నిధులతో సేవా కార్యక్రమం.. గ్రామస్తుల హర్షం**

ప్రభుత్వ నిధుల కోసం ఎదురుచూడకుండా సొంత నిధులతో గ్రామానికి అవసరమైన లైటింగ్ సదుపాయం కల్పించడం అభినందనీయమని మక్తగూడ గ్రామస్తులు అన్నారు. గ్రామంలో చీకటి సమస్యను గుర్తించి వెంటనే స్పందించిన మధుసూదన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. మక్తగూడలో ప్రారంభమైన ఐమాక్స్ లైట్లు కేవలం విద్యుత్ దీపాలు మాత్రమే కాకుండా.. రాత్రి వేళల్లో ప్రజలకు భద్రతకు ప్రతీకగా నిలుస్తాయని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు.

**గ్రామాభివృద్ధిలో అందరి భాగస్వామ్యం అవసరం**

గ్రామాల అభివృద్ధి ఒక్కరి వల్ల సాధ్యం కాదని, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, యువత, ప్రజలు సమష్టిగా కృషి చేయాలని మధుసూదన్ రెడ్డి పిలుపునిచ్చారు. ప్రజలకు నేరుగా ఉపయోగపడే కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ప్రజల అవసరాలను గుర్తించి వాటి పరిష్కారానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని అన్నారు. గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి తన వంతు సహకారం నిరంతరం ఉంటుందని హామీ ఇచ్చారు. మక్తగూడ నుంచి మండలమంతా.. వెలుగుల బాట మక్తగూడలో ప్రారంభమైన ఐమాక్స్ లైటింగ్ కార్యక్రమం ఇప్పుడు కొత్తూరు మండలంలోని ఇతర గ్రామాల ప్రజల్లో ఆసక్తిని రేకెత్తించింది. ఒక గ్రామంలో ప్రారంభమైన వెలుగులు.. త్వరలో గూడూరు ఉమ్మడి గ్రామాలతో పాటు మండలంలోని పలు గ్రామాలకు విస్తరించనున్నాయనే ప్రకటన ప్రజల్లో హర్షం నింపింది.సొంత నిధులతో మక్తగూడలో ఐమాక్స్ లైట్లు ఏర్పాటు చేసిన మధుసూదన్ రెడ్డి, ఇదే తరహాలో మరిన్ని గ్రామాలకు వెలుగులు అందించేందుకు ముందుకు రావడం గ్రామాభివృద్ధిపై ఆయనకున్న చిత్తశుద్ధికి నిదర్శనమని స్థానికులు పేర్కొన్నారు.భారీగా పాల్గొన్న ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు బోకుల శ్రీరాములు, చిట్టెడి నరసింహారెడ్డి, మీనాక్షి దశరత్ నాయక్, మాజీ సర్పంచ్‌లు కట్న రాజు, రవి నాయక్, ఉప సర్పంచ్ రాములు గౌడ్, శంకర్ నాయక్, వార్డు సభ్యులు బోకుల రాజు, కాట్నా శివ, దయ్యాల శ్రీను, కాట్నా శ్రీను, చందర్ నాయక్, రాందాస్ నాయక్, శ్రీశైలం, శేఖర్, దయ్యాల పాండు, గోపాల్ నాయక్, సతీష్, శ్రీను, రాజు, దయ్యాల మల్లేష్, సుధాకర్, శేఖర్ గౌడ్, రమేష్, వడ్డె రాజు, మల్లేష్, శ్రీను, మోహన్ నాయక్, జయేందర్ రెడ్డి, పాపిరెడ్డి, మురళీధర్ రెడ్డి, దయానంద రెడ్డి, చిర్ర రాజు, ఆంగోత్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఏడుపాయల దుర్గమ్మను దర్శించుకున్న సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్.

**బి ఆర్ ఎస్ రాష్ట్ర యువ నాయకులు చింతా సాయినాథ్, శ్రీధర్ రెడ్డి ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్, దుర్గామాతకు పూజలు నిర్వహించారు.**

తెలుగు జ్యోతి దినపత్రిక 9 ఆగస్టు
సంగారెడ్డి ప్రతినిధి, డీ ప్రేమ్.



సంగారెడ్డి జిల్లా, ఈరోజు ఆదివారం ఆషాడ మాసం సందర్భంగా ఏడుపాయల వన దుర్గ భవాని మాత్రమే దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్. వారి తనయుడు బిఆర్ఎస్ నాయకులు చింత సాయినాథ్, సదాశివపేట మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శ్రీధర్ రెడ్డి, కోదూరు రమేష్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్. ఏడుపాయల దుర్గామాతను దర్శించుకుని పూజలు నిర్వహించారు.
ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ కు ఘన స్వాగతం పలికి, అమ్మవారి ప్రత్యేక దర్శనం కల్పించారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఆలయ అర్చకులు ఆయనకు తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు. దఅమ్మవారి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు పార్టీ నాయకులు, కోదూరు రమేష్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, డి ప్రేమానందం రాష్ట్ర నాయకులు, జి శ్రీధర్ రెడ్డి తిరుమల తిరుపతి దేవస్థానం మాజీ డైరెక్టర్,ఎం విటల్ కొండాపూర్ మండలం పార్టీ అధ్యక్షులు, డి రామచంద్రయ్య మాజీ సర్పంచ్ , కే శ్రీధర్ రెడ్డి మాజీ మండల పార్టీ అధ్యక్షులు, పి మల్లేశం మాజీ మండల పార్టీ అధ్యక్షులు,పి గోవర్ధన్ రెడ్డి మండల ప్రధాన కార్యదర్శి,ఎన్ బిక్షపతి ఇంద్రకరణ్ మాజీ సర్పంచ్, ఎండి రుక్మద్దీన్ మాజీ సర్పంచ్, వినోద్ కుమార్ సర్పంచ్, సి కృష్ణమూర్తి బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర యువ నాయకులు, కొత్తపల్లి చక్రపాణి సంగారెడ్డి మండల పార్టీ అధ్యక్షులు. తోగర్పల్లి ప్రభాకర్ మాజీ ఉపసర్పంచ్ , వరుణ్ న్యాయవాది, సర్పంచులు, మాజీ సర్పంచులు, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, సంగారెడ్డి మండల నాయకులు, కొండాపూర్ మండలం నాయకులు, సదా శివ పేట పట్టణ మండల నాయకులు తదితరులు పాల్గొని ఏడుపాయల వనదుర్గ భవాని మాతను దర్శించుకొని పూజలు నిర్వహించి ఆశీర్వాదాలు తీసుకున్నారు.

# పెంజర్లలో ఘనంగా మహంకాళమ్మ, బీరప్ప స్వామి బోనాలు పాల్గొన్న ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి, కొత్తూరు మాజీ జెడ్పిటిసి ఎమ్మె శ్రీలత సత్యనారాయణ



తెలుగు జ్యోతి న్యూస్‌షాద్‌నగర్ ప్రతినిధి । ఆగస్టు 9

కొత్తూరు మండలం పెంజర్ల గ్రామంలో మహంకాళమ్మ, బీరప్ప స్వామి బోనాల ఉత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. గ్రామంలో పండుగ వాతావరణం నెలకొనగా, మహిళలు బోనాలతో అమ్మవారికి ప్రత్యేక నైవేద్యాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయాల వద్ద ప్రత్యేక పూజలు, కార్యక్రమాలు నిర్వహించారు.ఈ బోనాల ఉత్సవాలకు ఎమ్మెల్సీ నాగర్‌కుంట నవీన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మహంకాళమ్మ, బీరప్ప స్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామ ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు.బోనాలు తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే గొప్ప పండుగ బోనాల ఉత్సవాలని అన్నారు. తరతరాలుగా కొనసాగుతున్న ఆచారాలు, సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. గ్రామ ప్రజలు సుఖశాంతులతో, సంతోషంగా ఉండాలని, మహంకాళమ్మ, బీరప్ప స్వామి ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. పెంజర్ల గ్రామంలో బోనాల ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించడం అభినందనీయమని పేర్కొంటూ, గ్రామ ప్రజలకు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ ఎమ్మె శ్రీలత సత్యనారాయణ, మాజీ సర్పంచ్ వనం బాల్‌రాజ్, మాజీ ఉపసర్పంచ్ సుధాకర్, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు సన్నగ్గాడెం జంగయ్య, నాయకులు కుమ్మరి పోచయ్య, వనం బిర్యాయ, పలుకుట మల్లేష్, పొన్నం శేఖర్, కోట మల్లేష్, బి.రాజు, నందిగామ సుధాకర్, మామిడి రాజేందర్ రెడ్డి, రాముట్ల రాములు, పొన్నం జంగయ్య, పొన్నం రాజు, పొన్నం యాదయ్య, మంద శీను, మంద కుమార్, కురుమ శివచారి, యాదవ సంఘం సభ్యులు, గ్రామ ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు కుటుంబం నుంచి వచ్చా అందరికీ అందుబాటులో ఉంటా

మేకగూడ పిఎసిఎస్ చైర్మన్ అంబటి ప్రభాకర్
ఎస్ బి పల్లిలో పిఎసిఎస్ చైర్మన్‌కు ఘన సన్మానం

**కొత్తూరు :** తనపై నమ్మకంతో మేకగూడ పిఎసిఎస్ చైర్మన్‌గా బాధ్యతలు అప్పగించిన ప్రజాప్రతినిధులకు, పార్టీ ముఖ్య నాయకులకు, సహకరించిన రైతు సోదరులకు ప్రత్యేక ధన్యవాదాలని చైర్మన్ అంబటి ప్రభాకర్ అన్నారు.

# బోనాల పర్వదిన వేడుకల్లో పాల్గొన్న పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ

మాదాపూర్ డివిజన్‌లో పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు
ప్రజలకు బోనాల శుభాకాంక్షలు

తెలుగుజ్యోతి, శేరిలింగంపల్లి, ఆగస్టు 9:



తెలంగాణ రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన బోనాల పర్వదినం సందర్భంగా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ. బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో అంగరంగా వైభవంగా నిర్వహించుకోవాలని పిలుపునిచ్చారు. మాదాపూర్ డివిజన్ పరిధిలోని ఇజ్జత్‌నగర్, చంద్రనాయక్ తండా ప్రాంతాల్లో జరిగిన బోనాల ఉత్సవాల్లో సీనియర్ నాయకుడు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్‌తో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొని అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ ఆషాఢ మాస బోనాల పర్వదినం సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, నాయకులకు, కార్యకర్తలకు, పాత్రికేయ మిత్రులకు, మహిళలకు, అభిమానులకు, శ్రేయోభిలాషులకు శుభాకాంక్షలు తెలిపారు. అమ్మవారి కృప ప్రజలందరిపై ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచే బోనాల మహోత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం ఆనందదాయకమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని మతాలను సమానంగా చూస్తూ ఈ ఏడాది బోనాల ఉత్సవాల కోసం రూ.20 కోట్లు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని 92 దేవాలయాలకు రూ.30,71,000 నిధులు మంజూరు అయ్యాయని తెలిపారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పారిశుధ్యం, తాగునీరు, విద్యుత్, భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, వైద్య సదుపాయాలు వంటి అన్ని ఏర్పాట్లు సమన్వయంతో అమలు చేస్తున్నట్లు వివరించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు అన్ని చర్యలు తీసుకుంటున్నారని, ప్రశాంత వాతావరణంలో బోనాలు నిర్వహించుకునేలా ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, భక్తులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

Printer, publisher and Owned by DUVVALA SHEKAR YADAV, Published from PLOT NO, 427, H NO 6-1-4, PRASHANTH NAGAR, MIYAPUR, HYDERABAD, TELANGANA - 500049.
Printed from NALIVELI EXPRESS, MAIN ROAD, PATTIKONDA, KURNOOL, ANDHRA PRADESH - 518380. Editor: DUVVALA SHEKAR YADAV, PRGI NO TGTEL/25/A2223

# మేకగూడ పీఏసీఎస్ చైర్మన్‌గా అంబటి ప్రభాకర్

## పాలకవర్గ సభ్యులతో కలిసి ఘనంగా ప్రమాణ స్వీకారం

## రైతుల సంక్షేమమే లక్ష్యం.. మేకగూడ పీఏసీఎస్‌ను ఆదర్శ సంఘంగా తీర్చిదిద్దుతా: అంబటి ప్రభాకర్







తెలుగు జ్యోతి న్యూస్ షాద్నగర్ ప్రతినిధి ఆగస్టు 9

నందిగామ మండల పరిధిలోని మేకగూడ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నూతన చైర్మన్‌గా శేరిగూడ భద్రయ్యపల్లి మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి అంబటి ప్రభాకర్ బాధ్యతలు స్వీకరించారు. శనివారం మేకగూడ పీఏసీఎస్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులతో కలిసి ఆయన ప్రమాణ స్వీకారం చేసి పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతు నాయకులు, అభిమానులు అంబటి ప్రభాకర్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

**పార్టీ కార్యకర్తలకు గుర్తింపు..**

కాంగ్రెస్ ప్రభుత్వం సహకార సంఘాల పాలకవర్గాలను నామినేటెడ్ పద్ధతిలో నియమించడంతో ప్రజాక్షేత్రంలో చురుకుగా పనిచేస్తున్న పార్టీ నాయకులు, కార్యకర్తలకు అవకాశం లభిస్తోందని కాంగ్రెస్ శ్రేణులు పేర్కొన్నారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం అందుబాటులో ఉంటూ, గ్రామ అభివృద్ధికి కృషి చేసిన అంబటి ప్రభాకర్‌కు మేకగూడ పీఏసీఎస్ చైర్మన్ పదవి దక్కడం పట్ల పార్టీ శ్రేణుల్లో హర్షం వ్యక్తమవుతోంది. శేరిగూడ భద్రయ్యపల్లి సర్పంచ్‌గా పనిచేసిన సమయంలో అంబటి ప్రభాకర్ గ్రామ అభివృద్ధికి పలు కార్యక్రమాలు చేపట్టారని, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేశారని నాయకులు గుర్తుచేశారు. గ్రామీణ ప్రాంతాల్లో రైతులు, ప్రజలతో సన్నిహితంగా ఉంటూ వారి సమస్యలను తెలుసుకోవడంలో ఆయనకు ఉన్న అనుభవం పీఏసీఎస్ నిర్వహణలో ఉపయోగపడుతుందని తెలిపారు.

**ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు కృతజ్ఞతలు**

అంబటి ప్రభాకర్‌ను మేకగూడ పీఏసీఎస్ చైర్మన్‌గా ఎంపిక చేయడంలో షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కీలకంగా వ్యవహరించారని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. రైతుల సమస్యలను పరిష్కరించేందుకు, సహకార సంఘాలను బలోపేతం చేసేందుకు అంబటి ప్రభాకర్ వంటి అనుభవం ఉన్న నాయకుడికి బాధ్యతలు అప్పగించడం అభినందనీయమని అన్నారు.

**"మేకగూడ పీఏసీఎస్‌ను రాష్ట్రంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దుతా"**

చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం అంబటి ప్రభాకర్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ శ్యామ్‌సుందర్‌రెడ్డి, కొత్తూరు మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి, కొత్తూరు మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. "రైతుల సంక్షేమమే నా ప్రధాన లక్ష్యం. మేకగూడ పీఏసీఎస్ పరిధిలోని రైతులకు సహకార సంఘం ద్వారా అందాల్సిన సేవలను మరింత మెరుగుపరుస్తా. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అందుబాటులో ఉండి పనిచేస్తా. పీఏసీఎస్‌ను మరింత బలోపేతం చేసి రాష్ట్రంలోనే ఆదర్శ సహకార సంఘంగా తీర్చిదిద్దేందుకు అహర్నిశలు కృషి చేస్తా" అని అంబటి ప్రభాకర్ స్పష్టం చేశారు.

**రైతులకు మరింత చేరువగా సహకార సేవలు**

మేకగూడ పీఏసీఎస్ పరిధిలోని రైతులకు అవసరమైన సహకార సేవలను సమర్థవంతంగా అందించడమే లక్ష్యంగా పనిచేస్తామని ఆయన తెలిపారు. రైతుల అవసరాలను తెలుసుకుని పాలకవర్గ సభ్యులతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతానన్నారు. సహకార సంఘం ద్వారా రైతులకు అందే సేవలు, ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడంతో పాటు సంఘం అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపడతామని పేర్కొన్నారు.

**కాంగ్రెస్ శ్రేణుల్లో హర్షం**

అంబటి ప్రభాకర్‌కు మేకగూడ పీఏసీఎస్ చైర్మన్ పదవి దక్కడంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హర్షం వ్యక్తం చేశారు. ఆయన నాయకత్వంలో పీఏసీఎస్ మరింత అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే చైర్మన్‌గా అంబటి ప్రభాకర్ పనిచేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు, రైతు నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మేకగూడ పీఏసీఎస్ పాలకవర్గ సభ్యులు, అభిమానులు తదితరులు పాల్గొని నూతన చైర్మన్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

## మెదక్ ఏడుపాయల వన దుర్గ మాతను దర్శించుకున్న, రాష్ట్ర నాయకులు డాక్టర్ డీ ప్రేమానందం .

**దుర్గా భవాని మాతను దర్శించుకొని పూజలు నిర్వహించిన ,**
**ఎన్ బిక్షపతి, కొత్త కాపు శ్రీధర్ రెడ్డి. గౌరీ రెడ్డి శ్రీధర్ రెడ్డి.**
**శ్రీ కృష్ణమూర్తి యాదవ్, పి మల్లేశం. ఏ దేవేందర్, ప్రభాకర్, వరుణ్ కుమార్.**

తెలుగు జ్యోతి దినపత్రిక 9 ఆగస్టు సంగారెడ్డి ప్రతినిధి,డీ ప్రేమ్.

సంగారెడ్డి జిల్లా, మెదక్ ఏడుపాయల వన దుర్గామాతను ఆదివారం ఆషాడ మాసం సందర్భంగా ఈరోజు దర్శించుకొని పూజలు నిర్వహించిన నాయకులు. మెదక్ ఏడపాల దుర్గామాతను దర్శించుకుని పూజలు నిర్వహించినారు. వారు మాట్లాడుతూ దుర్గ భవాని ఆశీస్సులు ప్రజల పైన ఉండాలని ప్రజలందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలని, ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు దుర్గామాత కలగాలని ప్రార్థించి వేడుకున్నారు. ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని సకాలంలో వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో జి శ్రీధర్ రెడ్డి తిరుమల తిరుపతి దేవస్థానం మాజీ డైరెక్టర్, డాక్టర్ డీ ప్రేమానందం రాష్ట్ర నాయకులు ఉమ్మడి మెదక్ జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ కమిషన్ మాజీ డైరెక్టర్, కే శ్రీధర్ రెడ్డి బిఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షులు,పి మల్లేశం మాజీ సర్పంచ్, వినోద్ కుమార్ సర్పంచ్, ప్రభాకర్ మాజీ ఉపసర్పంచ్, ఏ దేవేందర్ మల్కాపూర్ చెరువు ఆయకట్టు మాజీ చైర్మన్, వరుణ్ కుమార్ న్యాయవాది, శ్రీ కృష్ణమూర్తి బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర యువ నాయకులు, కే నరేందర్ మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్, తదితరులు ఏడుపాయల దుర్గామాతను దర్శించుకొని పూజలు నిర్వహించి ఆశీర్వాదాలు తీసుకున్నారు.










# తిరుపతి రెడ్డికి ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,









**పాల్గొన్న మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, చేగూర్ సింగిల్ విండో చైర్మన్ పసుల బుచ్చయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దేపల్లె కుమారస్వామి గౌడ్**

షాద్‌నగర్, ఆగస్టు 9:

కొడంగల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ ఏనుముల తిరుపతి రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా సన్మానించిన. షాద్‌నగర్ నియోజకవర్గ శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్, ఆధ్వర్యంలో కొడంగల్ నియోజకవర్గ ఇన్చార్జ్ తిరుపతి రెడ్డికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, కోత్తూరు ఉమ్మడి మండలం మాజీ ఎంపీపీ యం శివశంకర్ గౌడ్, తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు తిరుపతి రెడ్డిని కలిసి పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని ఆకాంక్షించారు. ప్రజా జీవితంలో మరింత ఉన్నత స్థాయికి ఎదిగి, ప్రజలకు మరింత సేవ చేయాలని, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని కోరుకున్నారు. కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహం తిరుపతి రెడ్డి జన్మదిన వేడుకల్లో షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని శుభాకాంక్షలు తెలపడంతో పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది. నాయకులు, కార్యకర్తలు పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకుంటూ వేడుకలను ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు. ఈ సందర్భంగా షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎంపీపీ ఎం. శివశంకర్ గౌడ్ మాట్లాడుతూ తిరుపతి రెడ్డి ప్రజా జీవితంలో మరింత ముందుకు సాగాలని, ప్రజల కోసం నిరంతరం పనిచేస్తూ మంచి గుర్తింపు పొందాలని ఆకాంక్షించారు. ఆయన నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతం కావాలని కోరుకున్నారు. ప్రజా సేవలో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలి తిరుపతి రెడ్డి ప్రజలతో మమేకమై పనిచేస్తూ పార్టీ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లాలని, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని నాయకులు ఆకాంక్షించారు. జన్మదినం సందర్భంగా నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై శుభాకాంక్షలు తెలపడంతో వేడుకలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో నందిగామ సర్పంచ్ కొమ్ము కృష్ణ, చేగూర్ సింగిల్ విండో చైర్మన్ పసుల బుచ్చయ్య, మేక గూడ సింగిల్ విండో చైర్మన్ అంబటి ప్రభాకర్, నందిగామ సింగిల్ విండో చైర్మన్ వెంకట్ రెడ్డి, నందిగామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దేపల్లె కుమారస్వామి గౌడ్, కొత్తూరు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి, కొత్తూరు మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జే సుదర్శన్ గౌడ్, కొత్తూరు మండల్ మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హరినాథ్ రెడ్డి, చేగూర్ గ్రామ సర్పంచ్ మంకాల శ్రీశైలం, వెంకమ్మగూడ గ్రామ సర్పంచ్ గొర్ల పల్లి అశోక్, బుగ్గోనీగూడ బుగ్గ సాలయ్య, సిద్దాపూర్ సర్పంచ్ బాసు నాయక్, గూడూరు గ్రామ సర్పంచ్ దయానంద్ గుప్తా, వైయం తాండ సర్పంచ్ గోవింద నాయక్, నందిగామ ఉప సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు ఆవుల మంద శివశంకర్,



నర్సప్పగూడ మాజీ సర్పంచ్ కావలి కృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ జయ దుర్గా మైసమ్మ దేవాలయంలో ఘనంగా బోనాల పండుగ జాతర.

పాల్గొన్న పీఏసీ చైర్మన్ గాంధీ వారిసతీమణి శ్యామలాదేవి..

తెలుగుజ్యోతి,శేరిలింగంపల్లి ఆగస్టు 9:



శ్రీ జయ దుర్గా మైసమ్మ దేవాలయం, హైదర్ నగర్ లో ఈరోజు,ఆదివారం బోనాల పండుగ మహోత్సవాన్ని అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి విశేష పూజలు, అభిషేకాలు నిర్వహించడంతో పాటు భక్తులకు ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. ఈ ఏడాది బోనాల పండుగ సందర్భంగా అమ్మవారి విశేష అలంకరణ,మండపం లో వృత్తాకారంలో ఏర్పాటు చేసిన పుష్పాలంకరణ, వివిధ రకాల పుష్పా లతో రూపొందించిన అమ్మవారి ప్రతిమ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.పుష్పా లతో సుందరంగా తీర్చిదిద్దిన అమ్మవారి ప్రతిమ భక్తులను విశేషంగా ఆక ట్టుకుంది.ఈ సందర్భంగా శాసన సభ్యులు, పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ అరెకపూడి గాంధీ, ఛవారి సతీమణితో కలిసి దేవాలయాన్ని సందర్శించి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. అలాగే మాజీ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు కూ డా దేవాలయాన్ని సందర్శించి అమ్మవారి ఆశీస్సులు పొందారు.బోనాల పండుగ సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు దేవాలయానికి తరలివచ్చి అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకు న్నారు. శ్రీయుత కమిషనర్, దేవాదాయ శాఖ ఆదేశాలు అనుసరించి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగ కుండా ఆలయ అధికారులు,అర్చకులు, సిబ్బంది, బాజా భజంత్రీలు, సేవకులు, పోలీస్, జిహెచ్ఎంసి, ఇతర శాఖల సిబ్బంది సమన్వయంతో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. కృతజ్ఞతాభివందనం శ్రీ జయ దుర్గా మైసమ్మ దేవాలయంలో ఆదివారం రోజు నిర్వహించిన బోనాల పండుగ మహోత్సవం అంగరంగ వైభవంగా, అత్యంత భక్తిశ్రద్ధలతో విజయవంతంగా నిర్వహించబడింది.ఈ పవిత్ర కార్య క్రమానికి విచ్చేసి అమ్మవారి ఆశీస్సు లు పొందిన భక్తులందరికీ హృదయ పూర్వక కృతజ్ఞతలు అని ఆలయ నిర్వహణ కమిటీ సభ్యులు తెలిపారు.

# కైసర్‌నగర్‌లో అంగరంగ వైభవంగా శ్రీ రేణుక ఎల్లమ్మ ఢ శ్రీ నల్లపోచమ్మ ఆషాఢ మాస బోనాల ఉత్సవాలు







కైసర్‌నగర్‌లో కన్నుల పండువగా శ్రీ నల్లపోచమ్మ బోనాలు
డప్పు మేళాలు.. శివశక్తుల నృత్యాలు.. పోతురాజుల
విన్యాసాలతో మార్మోగిన కైసర్‌నగర్
బోనాల సంబరాల్లో కైసర్‌నగర్
బోనాలతో తరలివచ్చిన మహిళలు.. డప్పు మేళాలతో
సందడిగా సాగిన వేడుకలు
ఐకమత్యానికి ప్రతీకగా శ్రీ నల్లపోచమ్మ బోనాలు
మతాలకు అతీతంగా భక్తులంతా ఒక్కటై అమ్మవారికి మొక్కులు..
సుఖశాంతులు, సకాలంలో వర్షాలు కురవాలని ప్రార్థనలు
భక్తిశ్రద్ధలతో నల్లపోచమ్మ అమ్మవారి బోనాలు
శివశక్తుల నృత్యాలు, పోతురాజుల సందడితో
అంగరంగ వైభవం.. పెద్ద సంఖ్యలో పాల్గొన్న భక్తులు

తెలుగు జ్యోతి న్యూస్ కైసర్ నగర్: ఆగస్టు 9

గాజులరామారం డివిజన్ పరిధిలోని కైసర్‌నగర్‌లో శ్రీ రేణుక ఎల్లమ్మ ఢ శ్రీ నల్లపోచమ్మ అమ్మవారి బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో, అంగరంగ వైభవంగా నిర్వహించారు. అమ్మవారి ఆలయం వద్ద నిర్వహించిన ఈ బోనాల ఉత్సవాలకు పరిసర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. మహిళలు సంప్రదాయబద్ధంగా బోనాలను నెత్తిన పెట్టుకుని అమ్మవారికి సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

ఉత్సవాల్లో భాగంగా డప్పు మేళాలు, శివశక్తుల నృత్యాలు, పోతురాజుల విన్యాసాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. డప్పుల మోతలు, భక్తుల జయజయధ్వానాలతో కైసర్‌నగర్ పరిసర ప్రాంతం ఆధ్యాత్మిక వాతావరణంతో మార్మోగింది. చిన్నారులు, మహిళలు, యువత, వృద్ధులు ఉత్సాహంగా పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**కులమతాలకు అతీతంగా భక్తి భావం**

ఈ బోనాల ఉత్సవాల్లో హిందూ, ముస్లిం, క్రైస్తవులు అనే తేడా లేకుండా కులమతాలకు అతీతంగా స్థానిక ప్రజలు పరస్పరం కలిసిమెలిసి పాల్గొనడం ప్రత్యేకంగా నిలిచింది. అన్నదమ్ముల్లా ఐకమత్యంతో జీవిస్తూ, ఒకరి పండుగను మరొకరు గౌరవిస్తూ నిర్వహించిన ఈ వేడుకలు కైసర్‌నగర్‌లోని సామాజిక ఐక్యతకు ప్రతీకగా నిలిచాయి. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరికీ సుఖశాంతులు కలగాలని, సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు పుష్కలంగా పండాలని, ప్రతి కుటుంబంలో ఆయురారోగ్యాలు, ఆనందం, ఐశ్వర్యం వెల్లివిరియాలని భక్తులు శ్రీ నల్లపోచమ్మ అమ్మవారిని ప్రార్థించారు.

భక్తులతో కిటకిటలాడిన ఆలయ ప్రాంగణం

బోనాల సందర్భంగా ఆలయాన్ని ప్రత్యేకంగా అలంకరించడంతో పాటు అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఉదయం నుంచే భక్తులు ఆలయానికి చేరుకుని అమ్మవారిని దర్శించుకున్నారు. మహిళలు సంప్రదాయ దుస్తుల్లో బోనాలతో తరలిరావడంతో పండుగ వాతావరణం మరింత శోభాయమానంగా మారింది. పోతురాజుల సందడి, శివశక్తుల నృత్యాలు, డప్పు మేళాల మధ్య బోనాల ఊరేగింపు ఉత్సాహంగా సాగింది. భక్తులు అమ్మవారి నామస్మరణ చేస్తూ మొక్కులు చెల్లించుకున్నారు. ఉత్సవాలను పురస్కరించుకుని ఆలయ పరిసరాల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు అవసరమైన ఏర్పాట్లు చేశారు.

**ఉత్సవాల విజయవంతానికి నిర్వాహకుల కృషి**

శ్రీ నల్లపోచమ్మ బోనాల ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు ఆలయ నిర్వాహకులు, కమిటీ సభ్యులు, భక్తులు సమష్టిగా కృషి చేశారు. ఈ సందర్భంగా గుడి అధ్యక్షుడు ఏకుల బాలకృష్ణ, ఆలేటి వెంకటేష్, ముఖ్య సలహాదారు మద్దెల సాయిబాబా, శ్రీనివాస్ తదితరులు ఉత్సవాల నిర్వహణలో కీలక పాత్ర పోషించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సూరారం పోలీస్ స్టేషన్ సీఐ బాలరాజు, ఎస్సై కృష్ణ, పాల్గొన్నారు ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ. ప్రతి సంవత్సరం శ్రీ నల్లపోచమ్మ అమ్మవారి బోనాల ఉత్సవాలను మరింత ఘనంగా నిర్వహించేందుకు కృషి చేస్తామని తెలిపారు. అమ్మవారి ఆశీస్సులతో కైసర్‌నగర్ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. బోనాల ఉత్సవాల్లో భక్తులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. కులమతాలకు అతీతంగా అందరూ కలిసికట్టుగా పండుగను జరుపుకోవడం ద్వారా "ఐకమత్యమే మన బలం" అనే సందేశాన్ని చాటిచెప్పారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు

# బుగ్గోనీగూడలో ఘనంగా మైసమ్మ, ఉప్పాలమ్మ బోనాలు గ్రామ సర్పంచ్ బుగ్గ సాలయ్య ఆధ్వర్యంలో





నందిగామ, ఆగస్టు 9 (తెలుగు జ్యోతి):

నందిగామ మండల పరిధిలోని బుగ్గోనీగూడ గ్రామంలో ఆషాఢ మాసం సందర్భంగా మైసమ్మ, ఉప్పాలమ్మ అమ్మవార్ల బోనాల ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ బుగ్గ సాలయ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.బోనాల సందర్భంగా మహిళలు సంప్రదాయ దుస్తులు ధరించి నెత్తిన బోనాలు ఎత్తుకుని అమ్మవార్ల ఆలయానికి చేరుకున్నారు. డప్పుల మోతలు, భక్తి గీతాలు, అమ్మవారి నైవేద్యం సమర్పించారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బుగ్గ సాలయ మాట్లాడుతూ గ్రామ ప్రజలందరిపై మైసమ్మ, ఉప్పాలమ్మ అమ్మవార్ల కృపాకటాక్షాలు ఉండాలని ఆకాంక్షించారు. ప్రతి సంవత్సరం గ్రామంలో బోనాల ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బేబీ అనిల్, 1వ వార్డు సభ్యుడు బుగ్గ భాస్కర్, ఇతర వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, భక్తులు



తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చందానగర్ డివిజన్ లో బోనాల మహోత్సవం



పాల్గొన్న ప్రముఖ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముువ్వ సత్యనారాయణ,
మియాపూర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు, ప్రసాద్స్ ఫౌండేషన్
ఫౌండర్ చైర్మన్, లయన్ డి ఎస్ అర్ కె ప్రసాద్ లు..

తెలుగుజ్యోతి,శేరిలింగంపల్లి ఆగస్టు 9..

తెలంగాణ రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు మొవ్వ సత్యనారాయణ, మియాపూర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు డి ఎస్ అర్ కె ప్రసాద్, బోనాలు పండుగ సందర్భంగా చందానగర్ లోని పోచమ్మ దేవాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన 2026 బోనాలు కార్యక్రమంలో మాజి కౌన్సిలర్ రవీందర్ రావు ఆహ్వానం మేరకు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మొవ్వ సత్యనారాయణ డి ఎస్ అర్ కె ప్రసాద్ అమ్మవారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజలందరికీ అమ్మవారి ఆశీస్సులు ఉండాలని ప్రార్థించారు.అనంతరం మొవ్వ సత్యనారాయణ కి మరియు డి ఎస్ అర్ కె ప్రసాద్ కి, రవీందర్ రావు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కట్ల శేఖర్ రెడ్డి, హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండా విజయ్ ల తోపాటుఈ కార్యక్రమంలో శ్రీ డి ఎస్ అర్ కె ప్రసాద్ టీమ్ సభ్యులు వినోద్ చౌదరి, బాలు, రాజేష్, సింహాచలం, అభి, సాయి ఈశ్వర్ తదితరులతో పాటు కాలనీ ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, సభ్యులుపాల్గొన్నారు.

## డాక్టరేట్ అవార్డు గ్రహీత ,డీ ప్రేమానందం ను సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన నాయకులు.



తెలుగు జ్యోతి న్యూస్ 9 ఆగస్టు సంగారెడ్డి ప్రతినిధి, డి ప్రేమ్.

సంగారెడ్డి జిల్లా, సంగారెడ్డి పట్టణంలో ఆదివారం రోజున డాక్టరేట్ అవార్డు గ్రహీత ప్రేమానందం కు శుభాకాంక్షలు తెలియజేసి సత్కరించారు. వారు మాట్లాడుతూ డి ప్రేమానందం గత మూడు దశాబ్దాల నుంచి సోషల్ వర్కర్ గా, సామాజిక కార్యకర్తగా పనిచేస్తూ అనేక సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు. వివిధ ప్రజా సంఘాల్లో పని చేసినారు. అందుకు ఆయనను గౌరవించి డాక్టరేట్ అవార్డు ఇచ్చి సన్మానించి సత్కరించినందుకు ఈరోజు సంగారెడ్డి నియోజకవర్గ నాయకులు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు, గౌరీ రెడ్డి శ్రీధర్ రెడ్డి తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు మాజీ మెంబర్, సి కృష్ణమూర్తి బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర యువ నాయకులు, కే శ్రీధర్ రెడ్డి బిఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షులు, పి మల్లేశం మాజీ సర్పంచ్, ఏ దేవేందర్ మల్కాపూర్ పెద్ద చెరువు ఆయకట్టు మాజీ చైర్మన్, గోవింద్ నాయక్ సర్పంచ్, తోగర్పల్లీ మాజీ ఉపసర్పంచ్ ప్రభాకర్, వరుణ్ కుమార్ న్యాయవాది, కే నరేందర్ మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్, తదితరులు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## కీ॥శే॥ యలమంచిలి నరేంద్రనాథ్ గారికి ఘన నివాళి.



తెలుగుజ్యోతి,శేరిలింగంపల్లి, ఆగస్టు 9:

ఇటీవల స్వర్గస్థులైన కీ॥శే॥యలమంచిలి నరేంద్రనాథ్ పెద్దకర్మ కార్యక్రమం లింగంపల్లిలోని గుల్మోహర్ పార్క్ కాలనీ నందు నిర్వహించబడింది. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు విచ్చేసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మొవ్వ సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ లయన్ డి.ఎస్.ఆర్.కె ప్రసాద్ వీరితో పాటు మియాపూర్ సీనియర్ నాయకులు , ఇతర ఆత్మీయులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా యలమంచిలి నరేంద్రనాథ్ మృతి పట్ల తమ సంతాపం ను వ్యక్తం చేశారు. వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ఈ కష్టసమయంలో వారికి భగవంతుడు ధైర్యాన్ని, మనోబలాన్ని ప్రసాదించాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ , మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు డి ఎస్ ఆర్ కె ప్రసాద్ టీమ్ సభ్యులు దొప్పలపూడి వినోద్ చౌదరి,బాలు, వరుణ్, అభి,సింహాచలం, రాజేష్, సాయి ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# రాత పరీక్షకు పక్కా వ్యూహం




తెలంగాణ పోలీస్ నియామక మండలి పోలీస్, ఎస్పీఎఫ్, ఫైర్, జైళ్ల శాఖల్లో ఖాళీగా ఉన్న 7,437 పోస్టుల భర్తీకి వేర్వేరుగా 4 నోటిఫికేషన్లు విడుదల చేసిన విషయం తెలిసిందే. పోలీస్ ఉద్యోగం సాధించాలనే లక్ష్యంతో వేలాది మంది యువత ప్రస్తుతం రాత పరీక్ష, శారీరక సామర్థ్య పరీక్షలకు సిద్ధమవుతున్నారు. ఖాకీ యూనిఫామ్ ధరించాలంటే కేవలం చదువుపైనే కాకుండా శారీరక దారుఢ్యం, మానసిక స్థైర్యం, క్రమశిక్షణపై కూడా దృష్టి పెట్టాలి. లక్ష్యంపై గురి, నిరంతర శ్రమ అనే సూత్రాన్ని పాటిస్తూ ముందుకు సాగితే పోలీస్ ఉద్యోగం సాధించడం కష్టమేమీ కాదని నిపుణులు సూచిస్తున్నారు. సమయాన్ని వృథా చేయకుండా ఇప్పటి నుంచే సన్నద్ధతను ముమ్మరం చేయాలని చెబుతున్నారు.

పోలీస్ ఉద్యోగాల రాత పరీక్షకు సిద్ధమయ్యే అభ్యర్థులు ముందుగా అధికారిక సిలబస్‌పై పూర్తి అవగాహన పెంచుకోవాలి. అర్థమెటిక్, రీజనింగ్, జనరల్ స్టడీస్, తెలంగాణ సంస్కృతి, చరిత్ర, జాగ్రఫీ, పాలిటీ తదితర అంశాలకు ప్రామాణిక పుస్తకాలను ఎంపిక చేసుకుని క్రమపద్ధతిలో చదవాలి. ఒకేసారి ఎక్కువ పుస్తకాలు చదవడం కంటే, పరిమితమైన మంచి పుస్తకాలను పలుమార్లు చదవడం ప్రయోజనకరంగా ఉంటుంది.

కరెంట్ అఫైర్స్ కీలకం : పోటీ పరీక్షల్లో వర్తమాన అంశాలు కీలక పాత్ర పోషిస్తాయి. అందుకే ప్రతిరోజూ నాణ్యమైన వార్తా పత్రికలను చదవడంతో పాటు ముఖ్యమైన అంశాలను నోట్స్ రూపంలో రాసుకోవాలి. గత ఆరు నుంచి ఎనిమిది నెలల జాతీయ, అంతర్జాతీయ, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయ పరిణామాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. వారానికి కనీసం ఒక మాక్ టెస్ట్ రాయడం, గత ప్రశ్నపత్రాలను సాధన చేయడం ద్వారా పరీక్షలో సమయ పాలన, కచ్చితత్వం పెరుగుతాయి.

ఫిజికల్ టెస్టే కీలక మలుపు : పోలీసు ఎంపిక ప్రక్రియలో శారీరక సామర్థ్య పరీక్షలు అత్యంత కీలకం. రాత పరీక్షకు సిద్ధమవుతున్నప్పుడే ఫిజికల్ ఈవెంట్లపై కూడా సమానంగా దృష్టి పెట్టాలి. ప్రతి రోజూ ఉదయం లేదా సాయంత్రం కనీసం ఒకటి నుంచి రెండు గంటల పాటు రన్నింగ్, లాంగ్ జంప్, షాట్‌పుట్ వంటి ఈవెంట్లను సాధన చేయాలి. ప్రారంభంలో శరీర సామర్థ్యానికి అనుగుణంగా వ్యాయామం చేస్తూ క్రమంగా వేగం, దూరం, సామర్థ్యాన్ని పెంచుకోవాలి.

ఆహారం, నిద్ర, క్రమశిక్షణ : శారీరక శిక్షణతో పాటు సరైన ఆహారం తీసుకోవడం కూడా అవసరం. శరీరానికి అవసరమైన ప్రోటీన్లు, పండ్లు, పాలు, డ్రై ఫ్రూట్స్ వంటి పోషకాహారాన్ని తీసుకోవాలి. తగినంత నీరు తాగడంతో పాటు ప్రతిరోజూ సరిపడా నిద్రపోవాలి. విశ్రాంతి లేకుండా అతిగా వ్యాయామం చేయడం వల్ల గాయాల బారిన పడే అవకాశం ఉంటుంది. కాబట్టి శిక్షణ, ఆహారం, విశ్రాంతి మధ్య సమతుల్యత పాటించాలి.

"రన్నింగ్, లాంగ్ జంప్, షాట్‌పుట్ వంటి ఈవెంట్లలో మెరుగైన ప్రతిభ సాధించాలంటే రోజువారీ సాధనే ప్రధాన మార్గం. మైదానంలో నిర్ణీత సమయాన్ని కేటాయించి నిరంతరం ప్రాక్టీస్ చేయాలి. అవసరమైతే నిపుణులు, శిక్షకుల సలహాలు తీసుకోవాలి. కొందరు వ్యక్తులు, పోలీసుల ఆధ్వర్యంలో ఉచిత శిక్షణా కార్యక్రమాలు కూడా నిర్వహిస్తుంటారు. వాటిని సద్వినియోగం చేసుకోవాలి" – స్వప్న, పీఈటీ

లక్ష్యం ఒక్కటే : పోలీసు ఉద్యోగం సాధించాలనే కలను నిజం చేసుకోవాలంటే చివరి నిమిషం వరకు వేచి ఉండకుండా ఇప్పటి నుంచే పక్కా ప్రణాళికతో ముందుకు సాగాలి. రోజువారీ చదువు, మాక్ టెస్టులు, గ్రౌండ్ ప్రాక్టీస్, సరైన ఆహారం, తగిన విశ్రాంతిని అలవాటుగా మార్చుకోవాలి. క్రమశిక్షణతో నిరంతరం శ్రమిస్తే ఖాకీ యూనిఫామ్ ధరించాలనే కలను సాకారం చేసుకోవచ్చని నిపుణులు సూచిస్తున్నారు.

# ప్రకాష్ గౌడ్ ఫ్యామిలీ వార్



**హైదరాబాద్ :** రాజేంద్రనగర్ రాజకీయం వేడెక్కింది. అధికారం, కుటుంబ బంధాలు, వ్యక్తిగత వివాహ నిర్ణయాలు కలగలిసి ఒక సంచలనాత్మక పొలిటికల్ డ్రామాకు తెరలేపాయి. నియోజకవర్గంలో తిరుగులేని నాయకుడిగా గుర్తింపు పొందిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌కు సొంత ఇంట్లోనే ఊహించని సవాలు ఎదురైంది. ఆయన కుమారుడు సంతోష్ గౌడ్ నేరుగా తండ్రిపైనే తీవ్రస్థాయిలో తిరుగుబాటు బావుటా ఎగరవేసి, మీడియా ముందుకు రావడం రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర కలకలం రేపుతోంది. ప్రజాప్రతినిధిగా అధికార పీఠంపై ఉన్న తండ్రికి, తన ప్రేమ వివాహానికి రక్షణ కోరుతున్న కుమారుడికి నడుమ సాగుతున్న ఈ పోరు ఇప్పుడు తెలంగాణలో హాట్ టాపిక్‌గా మారింది. ఈ వివాదానికి మూలం సంతోష్ గౌడ్ ప్రేమ వివాహ నిర్ణయమే. రూపా రెడ్డి కుమార్తెను వివాహం చేసుకోవాలని నిశ్చయించుకున్నప్పటి నుంచి కుటుంబంలో తీవ్ర ఉద్రిక్తతలు చోటుచేసుకున్నాయి. కేవలం వివాహాన్ని అడ్డుకోవడమే కాకుండా, తమకు మద్దతుగా నిలిచిన వారిపై భౌతిక దాడులు చేయిస్తున్నారని సంతోష్ నేరుగా ఎమ్మెల్యేపైనే సంచలన ఆరోపణలు చేశారు. ఇటీవల మణికొండలోని రూపా రెడ్డి నివాసంలో అపరిచిత వ్యక్తులు ప్రవేశించి సృష్టించిన అలజడి వెనుక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ హస్తం ఉందని, అంతర్గత ఆస్తి తగాదాలు, మనస్పర్థలే ఈ దాడులకు

కారణమని ఆయన స్పష్టం చేశారు. అధికార వర్గాల ఒత్తిడి, పోలీసుల వైఖరిపై కూడా సంతోష్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ప్రాణభయంతో అత్యవసరంగా డయల్–100 ద్వారా రక్షణ కోరినప్పటికీ, నార్సింగ్ పోలీసులు స్పందించిన తీరు అనుమానాస్పదంగా ఉందన్నారు. స్థానిక ప్రజాప్రతినిధి రాజకీయాధికారానికి పోలీసులు తలొగ్గారని, బాధితులకు న్యాయం చేయాల్సింది పోయి, రివర్స్‌లో తమపైనే అక్రమ కేసులు బనాయించేందుకు కుట్ర పన్నుతున్నారని ఆయన ఆరోపించారు. నిజాలు బయటపెట్టినందుకు తమ ప్రాణాలకు మరింత ముప్పు పెరిగిందని ఆందోళన వ్యక్తం చేశారు. అటు బాధితురాలు రూపా రెడ్డి సైతం ఇది ఒక ముందస్తు ప్రణాళిక ప్రకారం జరుగుతున్న రాజకీయ కుట్ర అని పేర్కొన్నారు. తమను జైలుకు పంపించేందుకు ఎమ్మెల్యే వర్గం తీవ్ర ప్రయత్నాలు చేస్తోందని, ప్రశాంతంగా జీవించే తమ కుటుంబానికి పోలీసు ఉన్నతాధికారులు రక్షణ కల్పించాలని విజ్ఞప్తి చేశారు. అయితే, ఈ డ్రామాలో ఊహించని మలుపుగా రూపారెడ్డిని పోలీసులు చిట్టీల పేరుతో మోసాలకు పాల్పడ్డారనే కేసులో అరెస్టు చేయడం స్థానికంగా మరింత ఉత్కంఠను పెంచింది. ఇది పోలీసులపై వచ్చిన ఆరోపణల కవర్–అప్ చర్యనా లేక పాత కేసుల అమలులో భాగమా అనే చర్చ మొదలైంది. మరోవైపు ఈ సంచలన ఆరోపణలపై ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ శైలి వ్యూహాత్మకంగా ఉంది. వాడెవడో తనకు తెలియదని, ఈ వ్యవహారంతో తనకు ఎలాంటి సంబంధం లేదని ఆయన సింపుల్ గా కొట్టి పారేశారు. సొంత కుమారుడి గుర్తింపునే ప్రశ్నించేలా వ్యాఖ్యానించడం ద్వారా ఈ వివాదం తీవ్రతను తగ్గించేందుకు ప్రయత్నించారా లేక సరైన సమయంలో పూర్తిస్థాయి సమాధానం చెప్పేందుకు సమయం తీసుకుంటున్నారా అనే కోణంలో విశ్లేషకులు భావిస్తున్నారు. మొత్తానికి రాజేంద్రనగర్ శాసనసభ్యుడి కుటుంబంలో రగులుకున్న ఈ నిప్పు, ఇప్పుడు తెలంగాణ వ్యాప్తంగా రాజకీయంగా పెద్ద దుమారాన్నే రేపుతోంది. అధికార బలం, కుటుంబ అంతర్గత వివాదాలు, పోలీసు వ్యవస్థ తీరు కలగలిసిన ఈ ఎపిసోడ్ రాబోయే రోజుల్లో ఏ మలుపు తిరుగుతుందో వేచి చూడాలి.

# 100 ఎకరాల్లో బస్ డిపో




**హైదరాబాద్ :** హైదరాబాద్‌లో ట్రాఫిక్ పెరుగుతోంది.. ఎక్కడికక్కడే ఫ్లై ఓవర్లు, అండర్‌పాస్‌లు ఏర్పాటు చేసినా సరే ట్రాఫిక్ మాత్రం తగ్గడం లేదు. మెట్రో రైలుతో పాటుగా ఆర్టీసీ ప్రజా రవాణా అందుబాటులో ఉన్నా సరే ట్రాఫిక్ కష్టాలు మాత్రం కొనసాగుతున్నాయి. ప్రతిరోజూ నగరంలో వాహనాలకు తోడు తెలంగాణలోని ఇతర జిల్లాలతో పాటుగా ఇతర రాష్ట్రాల నుంచి ఆర్టీసీ, ప్రైవేట్ బస్సులు హైదరాబాద్‌కు వస్తున్నాయి. ముఖ్యంగా ఏపీతో పాటుగా కర్ణాటక, మహారాష్ట్రల నుంచి ఆర్టీసీ బస్సులు నగరానికి రాకపోకలు కొనసాగిస్తున్నాయి. ఆర్టీసీ బస్సుల కోసంఎంజీబీఎస్, జేబీఎస్ బస్ స్టేషన్‌లు ఉన్నాయి.. అయినా సరే ఒత్తిడి ఏమాత్రం తగ్గడం లేదు. అందుకే తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్‌లో మరో బస్టాండ్ ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకుంది.. టీజీఎస్‌ఆర్టీసీ 100 ఎకరాల్లో అత్యాధునిక బస్ టెర్మినల్‌ను ప్లాన్ చేసింది. తాజాగా ఈ

డిపోకు సంబంధించి కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ కీలక ప్రకటన చేశారు. తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్ జగద్గిరిగుట్ట దగ్గర బస్ డిపో నిర్మాణం కోసం కుత్బుల్లాపూర్ మండలం గాజుల రామారం దగ్గర 100 ఎకరాలు కేటాయించినట్లు నితిన్ గడ్కరీ తెలిపారు. లోక్‌సభలో ఎంపీలు చామల కిరణ్‌కుమార్ రెడ్డి, ఈటల రాజేందర్ అడిగిన ప్రశ్నకు గడ్కరీ సమాధానం ఇచ్చారు. హైదరాబాద్ పరిధిలోని జగద్గిరిగుట్ట మీదుగా 28 జిల్లా బస్సులు, 47 సిటీ బస్సులు కలిపి రోజూ 404 ట్రిప్పుల వరకు తిరుగుతాయన్నారు. టీజీఎస్‌ఆర్టీసీ బస్ డిపో, టెర్మినల్ నిర్మాణం కోసం 99 ఏళ్లకు లీజుకు తీసుకోవడానికి హెచ్‌ఎంటీకి చెందిన స్థలాన్ని గుర్తించిందన్నారు. కానీ హెచ్‌ఎంటీ అధికారులు.. అంత సుదీర్ఘకాలం స్థలాన్ని లీజుకు ఇవ్వలేమని, 5 ఏళ్లకోసారి చొప్పున గరిష్ఠంగా 20 ఏళ్లకు మాత్రమే ఇస్తామని చెప్పారన్నారు. దీని

కోసం ఏటా రూ.6 కోట్ల లైసెన్స్ ఫీజు చెల్లించాలని చెప్పగా.. ఆ ప్రతిపాదనకు టీజీఎస్‌ఆర్టీసీ అంగీకరించలేదన్నారు. అందుకే రాష్ట్ర ప్రభుత్వం టీజీఎస్‌ఆర్టీసీకి గాజులరామారం దగ్గర హెచ్‌ఎంటీ భూములకు సమీపంలో 100 ఎకరాలు కేటాయించినట్లు కేంద్రమంత్రి గడ్కరీ తెలిపారు. గాజుల రామారంలో ఏర్పాటు చేయబోయే డిపోలో ఇంటర్ స్టేట్ బస్సు సర్వీసుల కోసం ప్రత్యేకంగా బస్ టెర్మినల్ ప్లాన్ చేశారు. సిటీ బస్సుల కోసం మరో టెర్మినల్, ఎలక్ట్రిక్ బస్సుల కోసం ప్రత్యేక ఛార్జింగ్ స్టేషన్ ఏర్పాటు చేయనున్నారు. హైదరాబాద్‌కు ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే బస్సు కారణంగా ట్రాఫిక్ సమస్యలు రాకుండా ప్రణాళికలు తయారు చేస్తున్నారు. ఇతర రాష్ట్రాలు, తెలంగాణలోని ఇతర జిల్లాల నుంచి వచ్చే బస్సులు ఈ డిపోకు వెళ్లనున్నాయి. అప్పుడు ఎలాంటి సమస్య ఉండదని భావిస్తున్నారు

## నేడే ఆఖరు

-మొదటిపేజీ తరువాయి

ముసాయిదా జాబితాపై అభ్యంతరాలను స్వీకరిస్తారు. ఈ వ్యవధిలో ఫారం--6 దరఖాస్తు చేసుకున్న వారికి ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి(ఈఆర్వో) నోటీసులు జారీ చేసి విచారణకు పిలుస్తారు. విచారణకు హాజరై కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) నిర్దేశించిన 12 రకాల ధ్రువీకరణ పత్రాల్లో ఏదో ఒక పత్రాన్ని పుట్టిన తేదీ, నివాస చిరునామాగా చూపించాల్సి ఉంటుంది. ఇన్ని ఇబ్బందులను తప్పించుకోవాలంటే నేడు (సోమవారం) మీ ఎన్యూమరేషన్ ఫారాన్ని పూరించి మీ ప్రాంత బీఎల్ఓకు అప్పగించాలి. భవిష్యత్తులో సర్--2026 ఓటర్ల జాబితా పౌరులకు కీలక ఆధారంగా మారనుంది. అక్టోబర్ 19న ప్రచురించే తుది ఓటర్ల జాబితాలో పేరు రాకుంటే భవిష్యత్తులో చిక్కులు ఎదురయ్యే అవకాశ ఉంది.

**ఆదివారం 19వేల ఫారాలే దరఖాస్తు**

రాష్ట్రంలో మొత్తం 3,38,26,448 మంది ఓటర్లుండగా, ఆదివారం సాయంత్రం 6 గంటల సమయానికి 2,64,30,494 మంది (78.14 శాతం) ఓటర్లు తమ ఎన్యూమరేషన్ ఫారాలను సమర్పించారు. ఆదివారం 19,376 మంది మాత్రమే ఫారాలు సమర్పించారు. చివరి రోజు సోమవారం రాత్రి 12 గంటల వరకు ఫారాలు తీసుకోవాలని బీఎల్ఓలకు ఆదేశించినట్లు జీహెచ్ఎంసీ అధికారి ఒకరు తెలిపారు. ఆ తర్వాత ఫారాలు సమర్పించడానికి గడువు ముగియనుంది. ఎన్యూమరేషన్ ఫారాలు తీసుకున్న వారిలో ఇంకా 4,88,532 మంది ఓటర్లు వాటిని పూరించి బీఎల్ఓలకు సమర్పించాల్సి ఉంది. ఫారాలు తీసుకోని వారిని సైతం పరిగణలోకి తీసుకుంటే మొత్తం 73,95,954 మంది (21.86 శాతం) ఓటర్లు ఇంకా ఎన్యూమరేషన్ ఫారాలు సమర్పించలేదు.

**వరుస సెలవులతో ఇబ్బందులు**

రెండో శనివారం, ఆదివారం, సోమవారం (బోనాలు) వరుసగా మూడు రోజులు సెలవులు రావడంతో కొన్ని ప్రాంతాల్లో బీఎల్ఓలు తమ విధులకు దుమ్మాకొట్టారని రాజకీయ పార్టీల నేతలు ఆరోపించారు. బోనాలు, రంగం సందర్భంగా 9, 10వ తేదీల్లో ఎన్యూమరేషన్ ఫారాలు తీసుకోబోమని బీఎల్ఓలు చెప్పినట్టు తమకు అనేక ఫిర్యాదులు అందాయని ఎంఐఎం అధినేత, ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ ఆదివారం 'ఎక్స్'లో ఆరోపించారు. 'సర్' షెడ్యూల్ ప్రకారం 10వ తేదీ వరకు ఫారాలు స్వీకరణ జరిగేలా చర్యలు తీసుకోవాలని కేంద్ర ఎన్నికల సంఘానికి విజ్ఞప్తి చేశారు.

## పెద్ది లేడని బాధపడొద్దు.. పెద్దన్నగా నేనున్నా

-మొదటిపేజీ తరువాయి

దుఃఖించారు. విషణ్ణ వదనంతో మౌనంగా ఉండిపోయారు. పెద్ది కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ 'పెద్ది భౌతికంగా మన మధ్య లేకపోయినా ఎలాంటి ఆందోళన చెందొద్దు. ధైర్యం కోల్పోవద్దు. కుటుంబానికి పెద్దదిక్కుగా నేనున్నా. పార్టీ అండగా ఉంటుంది'అని కేసీఆర్ భరోసా ఇచ్చారు. తల్లి అమృతమ్మ, భార్య స్వప్నకు ధైర్యం చెప్పిన ఆయన... పిల్లలు బాగా చదువుకోవాలని ఆశీర్వదించారు.

**ఉద్యమ సహచరుడిని తలచుకొని..**

తెలంగాణ ఉద్యమం..బీఆర్ఎస్ పార్టీ నిర్మాణంలో పెద్ది సుదర్శన్‌రెడ్డి పోషించిన కీలక పాత్రను కేసీఆర్ గుర్తు చేసుకున్నారు. పార్టీ ఆవిర్భావం నుంచి వరంగల్ జిల్లాలో ఉద్యమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో పెద్ది చేసిన కృషిని, తనతో ఆయనకున్న సుదీర్ఘ ఆత్మీయ అనుబంధాన్ని స్మరించుకున్నారు. ఎప్పుడూ చిరునవ్వుతో, కల్మషం లేని హృదయంతో అందరితో కలిసిపోయే పెద్ది ఇక లేరనే బాధతో కేసీఆర్ కొద్దిసేపు మాటలు రాక మౌనంగా ఉండిపోయారు. పరిస్థితిని గమనించిన పార్టీ ముఖ్య నేతలు ఆయన్ను అనునయించడంతో కొంత తేరుకున్నారు. అనంతరం పెద్ది సుదర్శన్‌రెడ్డి కుమారుడు నిదర్శన్‌రెడ్డి, కుమార్తె ధరి?మష్ఠకు రూ.కోటి చొప్పున రూ.2 కోట్ల చెక్కులు, పెద్ది తల్లి అమృతమ్మకు రూ.25 లక్షల చెక్కును అందించారు. కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని మరోసారి స్పష్టం చేశారు.

## బోనమెత్తిన పాతబస్తీ

-మొదటిపేజీ తరువాయి

తనయుడు వీరేందర్ గౌడ్ దంపతులు అమ్మవారికి దేవి మహాభిషేకాన్ని నిర్వహించి మొదటి బోనం సమర్పించారు. ఉదయం 7 గంటల నుంచి ప్రారంభమైన బోనాల సమర్పణ సాయంత్రం వరకు కొనసాగింది. బోనాలతో పెద్ద ఎత్తున తరలివచ్చిన మహిళలు గంటల తరబడి క్యూలైన్లలో నిలబడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్‌లు పట్టు వస్త్రాలు సమర్పించగా, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ బంగారు బోనం సమర్పించారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్, రాజ్యసభ సభ్యులు ఎం.అనిల్ కుమార్ యాదవ్, ఎంపీలు చామల కిరణ్ కుమార్ రెడ్డి, హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్యేలు తలసాని శ్రీనివాస్ యాదవ్, దానం నాగేందర్, పైడి రాకేష్ రెడ్డి, రాజ్ ఠాకూర్, తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత, శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ ముదిరాజ్, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, హైదరాబాద్ కలెక్టర్ ప్రియాంక ఆల, సినీ నటులు విజయ్ దేవరకొండ, ఆనంద్ దేవరకొండ, బేబి సినిమా ఫేం వైష్ణవి చైతన్య, దర్శకుడు వంగ సందీప్ రెడ్డి, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, మహిళా కమిషన్ చైర్ పర్సన్ గద్వాల విజయ లక్ష్మీ, బీసీ కమిషన్ సలహాదారుడు వి.హనుమంతరావు, మాజీ ఎంపీలు అంజన్ కుమార్ యాదవ్, తలసాని సాయికిరణ్ యాదవ్, నగర పోలీస్ కమిషనర్ వీ.సీ.సజ్జనార్ తదితరులు అమ్మవారిని దర్శించుకున్నారు.

## 80 శాతం తగ్గిన గులాబీ విరాళాలు



**హైదరాబాద్ :** తెలంగాణలో అధికారం కోల్పోయిన బీఆర్ఎస్‌కు బిగ్ షాక్ తగిలింది. ఏడీఆర్ రిపోర్ట్ ప్రకారం.. ఆ పార్టీ ఫండ్స్ ఏకంగా 82 శాతం పడిపోయాయి. గతంలో రూ. 85 కోట్లు పొందిన బీఆర్ఎస్‌కు రూ.15 కోట్లకు పడిపోయింది. మరోవైపు.. ఎంఐఎం పార్టీ కూడా విరాళాలను సున్నాగా ప్రకటించింది. అంతేకాకుండా.. ఈ 2 పార్టీలు తమ విరాళాల నివేదికలను ఎన్నికల కమిషన్‌కు గడువు దాటిన తర్వాతే సమర్పించాయని నివేదిక స్పష్టం చేసింది. తెలంగాణ ఏర్పడిన తర్వాత దాదాపు 10 ఏళు అధికారంలో ఉన్న భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్)కి అధికారాన్ని కోల్పోయిన తర్వాత తీవ్ర ఆర్థిక ఎదురుదెబ్బ తగిలింది. విరాళాల సమీకరణలో బీఆర్ఎస్ గ్రాఫ్ ఒక్కసారిగా పడిపోయింది. పొలిటికల్ ఫండింగ్ డిస్క్లోజర్స్‌పై 'అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్' (ఏడీఆర్) విడుదల చేసిన నివేదిక ప్రకారం.. 2024–25 ఆర్థిక సంవత్సరంలో రూ.20 వేల కంటే ఎక్కువ ఉన్న బీఆర్ఎస్ విరాళాలు గత ఏడాదితో పోలిస్తే ఏకంగా 82 శాతం క్షీణించాయి. 2023–24 ఆర్థిక సంవత్సరంలో 8 మంది దాతల ద్వారా రూ. 85 కోట్ల విరాళాలు పొందిన బీఆర్ఎస్ పార్టీ.. ఇక 2024–25 ఆర్థిక సంవత్సరంలో కేవలం 4 దాతల ద్వారా రూ. 15 కోట్లు మాత్రమే రాబట్టగలిగింది. దేశవ్యాప్తంగా విశ్లేషించిన ప్రాంతీయ పార్టీలన్నింటిలోనూ అత్యధికంగా నికర రూపంలో రూ. 70 కోట్ల మేర విరాళాలు కోల్పోయిన పార్టీగా బీఆర్ఎస్ నిలిచింది. గతంలో రద్దైన ఎలక్టోరల్ బాండ్ల ద్వారా రూ. 495 కోట్లు రాబట్టి తెలుగు రాష్ట్రాల పార్టీల్లోనే అత్యధిక నిధులు పొందిన పార్టీగా రికార్డు సృష్టించిన బీఆర్ఎస్‌కు.. అధికారం పోయిన తర్వాత విరాళాల ప్రవాహం మందగించడం గమనార్హం. తెలంగాణకు చెందిన మరొక ప్రముఖ ప్రాంతీయ పార్టీ ఆల్ ఇండియా మజ్లిస్ ఎ ఇత్తేహాదుల్ ముస్లిమీన్ (ఏఐఎంఐఎం) పరిస్థితి కూడా ఇలాగే ఉంది. ఎంఐఎం పార్టీ 2024–25 సంవత్సరానికి గాను రూ.20 వేల కంటే ఎక్కువ ఉన్న విరాళాలను సున్నాగా ప్రకటించింది. కాగా.. 2023–24లో ఈ పార్టీ 16 విరాళాల ద్వారా రూ. 9 లక్షలు వచ్చినట్లు వెల్లడించింది. నేషనల్ లెవల్‌లో గత ఏడాది నిధులు ప్రకటించి.. ఈ ఏడాది రూ.20 వేలకు పైబడిన విరాళాలు సున్నాగా చూపిన 3 పార్టీల్లో ఎంఐఎం ఒకటిగా నిలిచింది. ఎన్నికల కమిషన్ నిర్దేశించిన గడువును పాటించడంలోనూ తెలంగాణ పార్టీలు విఫలం అయ్యాయి. 2023–24లో సరైన సమయానికే విరాళాల వివరాలను ఈసీకి సమర్పించిన బీఆర్ఎస్, ఎంఐఎం.. 2024–25కి సంబంధించి మాత్రం గడువు దాటిన తర్వాతే నివేదికలు ఇచ్చాయి. బీఆర్ఎస్ నిర్ణీత గడువు కంటే 9 రోజులు ఆలస్యంగా రిపోర్ట్ చేయగా.. ఎంఐఎం 28 రోజుల ఆలస్యంగా తన నివేదికను సమర్పించినట్లు ఏడీఆర్ నివేదిక స్పష్టం చేసింది.

## అప్పుడు కలవనివ్వలేదు..
# ఇప్పుడు అదే హీరోతో!



మలయాళ నటి మమితా బైజు ప్రస్తుతం వరుస విజయాలతో మంచి జోష్‌లో ఉంది. ప్రేమలు సినిమాతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరైంది. 'డ్యూడ్' 'జన నాయకన్' చిత్రాలతో మరింత గుర్తింపు తెచ్చుకుంది. సూర్యతో కలిసి 'విశ్వనాథ్ అండ్ సన్స్'తో ఈ శుక్రవారం(ఆగస్టు 14) ప్రేక్షకులను పలకరించనుంది. ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ కేరళలో శనివారం జరిగింది. ఇందులో మాట్లాడిన మమిత తన చిన్ననాటి జ్ఞాపకాలని గుర్తుచేసుకుంది. '2015లో సూర్య ఓ కార్యక్రమం కోసం కొచ్చి వచ్చారు. అప్పుడు నేను ఎనిమిది, మా అన్నయ్య ఇంటర్ చదువుతున్నాం. సూర్యని చూసేందుకు అన్నయ్య తన స్నేహితులతో కలిసి కొచ్చి వెళ్లాడు. నేనూ వెళ్తానంటే మా తల్లిదండ్రులు పంపించలేదు. అన్నయ్య సూర్యతో ఫొటో దిగి చూపించాడు. నేను చాలా బాధపడ్డాను. ఇప్పుడు అదే హీరోతో కలిసి నటించే అవకాశం దక్కింది. ఈ ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో సూర్యతో కలిసి ఒకే వేదికపై నిలబడటం అదృష్టంగా భావిస్తున్నాను' అని మమిత చెప్పుకొచ్చింది. అభిమానిగా సూర్యని చూడాలనుకున్న తనకు.. ఇప్పుడు ఆయన సినిమాలో నటించే అవకాశం రావడం గొప్ప ఆశీర్వాదమని పేర్కొంది. వెంకీ అట్లూరి దర్శకత్వం వహించిన ఈ చిత్రం 45 ఏళ్ల వ్యక్తి 20 ఏళ్ల అమ్మాయితో ప్రేమలో పడటం అనే కాన్సెప్ట్‌తో తెరకెక్కించారు. ఇందులో రవీనా టాండన్, రాధికా శరత్‌కుమార్, నాజర్ తదితరులు కీలక పాత్రలు చేశారు. జీవీ ప్రకాశ్ కుమార్ సంగీతమందించాడు.

# పోలీసులు నన్ను పువ్వుల్లో పెట్టుకుని తీసుకొచ్చారు



ప్రస్తుతం 'రాకా' సినిమాతో బిజీగా ఉన్న అల్లు అర్జున్.. వైజాగ్?లో కనిపించాడు. తన 'ఏఏఏ సినిమాస్' మల్టీప్లెక్స్‌ని ఘనంగా ప్రారంభించాడు. హైదరాబాద్‌లో ఇప్పటికే ఇలా ఓ మల్టీప్లెక్స్ ఉండగా.. ఇప్పుడు విశాఖపట్నంలోనూ లాంచ్ చేశాడు. ఈ సందర్భంగా బన్నీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. ఇప్పుడు వైజాగ్ రోడ్డుపై అస్సలు నడవలేకపోతున్నానని చెప్పుకొచ్చాడు. 'గంగోత్రి' రోజుల్లో వైజాగ్ రోడ్డుపై ఎవరూ నన్ను గుర్తుపట్టేవారు కాదు. ఇప్పుడు అదే రోడ్డుపై నడవలేకపోతున్నాను. 'రాకా' షూటింగ్ ముంబైలో జరుగుతోంది. వైజాగ్ ప్రజల కోసం ఒక రోజు బ్రేక్ అడిగి వచ్చాను. అయితే పోలీసులు నన్ను ఎయిర్‌పోర్ట్ నుంచి పువ్వుల్లో పెట్టుకుని తీసుకొచ్చారు. వాళ్లకు థ్యాంక్స్' అని అన్నాడు. ఇక ఎదురుగా ఉన్న కొందరు అభిమానులు ఫొటో కావాలని అడగడంతో అందరూ ఇక్కడికి వచ్చేయండి అని స్టేజీపైకి ఆహ్వానించాడు. ఫ్యాన్స్‌కి నో అని చెప్పటం నా వల్ల కాదమ్మా అని అన్నాడు. ఎనిమిది స్క్రీన్లు ఉన్న ఈ మల్టీప్లెక్స్‌లో 'పుష్ప'లో గడ్డం కింద చేయి పెట్టే పోజు ఉన్న బన్నీ బొమ్మని ప్రదర్శన కోసం ఉంచారు. అలానే అల్లు అర్జున్‌కి సంబంధించిన పలు సినిమా స్టిల్స్ కూడా ఉంచారు. ఇకపోతే ప్రస్తుతం 'రాకా' చేస్తూ బిజీగా ఉన్నప్పటికీ మరోవైపు లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలోనూ తన 23వ మూవీ చేయనున్నాడు. దీని ప్రీ ప్రొడక్షన్ వర్క్ హైదరాబాద్‌లో జరుగుతోంది.

# వెండితెరను వణికించేందుకు రాబోతున్న మీర్జాపూర్..
## ట్రైలర్ వచ్చేది ఆరోజే!



భారతీయ ఓటీటీ చరిత్రలో సరికొత్త సంచలనాలు సృష్టించి, ప్రేక్షకులను విపరీతంగా అలరించిన మోస్ట్ పాపులర్ క్రైమ్ థ్రిల్లర్ ఫ్రాంచైజీ 'మీర్జాపూర్' ఇప్పుడు బిగ్ స్క్రీన్ పైకి దూసుకొస్తోంది. ఓటీటీ నుంచి నేరుగా వెండితెరపైకి అడుగుపెడుతున్న ఈ భారీ చిత్రం 'మీర్జాపూర్: ది మూవీ' కోసం దేశవ్యాప్తంగా ఉన్న సినీ ప్రియులు ఎంతగానో ఎదురుచూస్తున్నారు. కాగా, సినిమాపై అంచనాలను తారాస్థాయికి తీసుకువెళ్లేందుకు మేకర్స్ తాజాగా ఒక క్రేజీ అప్‌డేట్‌ను అనౌన్స్ చేశారు. ఈ చిత్రానికి సంబంధించిన మోస్ట్ అవేటెడ్ ట్రైలర్‌ను ఆగష్టు 11న గ్రాండ్‌గా విడుదల చేయబోతున్నట్లు ప్రకటించారు. విడుదల తేదీ దగ్గర పడుతుండటంతో సోషల్ మీడియాలో అభిమానుల ఉత్సాహం తారస్థాయికి చేరింది. కాలీన్ భయ్యా (పంకజ్ త్రిపాఠి), గుడ్డు పండిట్ (అలీ ఫజల్) మరియు అందరితో పాటు ప్రత్యేక ఆకర్షణగా నిలిచే మున్నా భయ్యా (దివ్యేందు) వంటి ఐకానిక్ పాత్రలతో ఈ సినిమా తెరకెక్కుతోంది. కేవలం డిజిటల్ స్క్రీన్‌లకే పరిమితం కాకుండా, ఈసారి ఏకంగా వెండితెరపై పవర్-ప్యాక్డ్ యాక్షన్‌తో సరికొత్త రికార్డులు సృష్టించేందుకు ఈ ఫ్రాంచైజీ సిద్ధమైంది. ఈ యాక్షన్ డ్రామా ప్రపంచవ్యాప్తంగా సెప్టెంబర్ 4న కేవలం థియేటర్లలో మాత్రమే విడుదల కానుంది

# విజయ్ సేతుపతి 'స్లమ్ డాగ్' నుంచి అదిరిపోయే అప్డేట్.. ఇంటెన్స్ లుక్‌లో టబు !




కోలీవుడ్ వెర్సటైల్ యాక్టర్ మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి, టాలీవుడ్ డాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాథ్ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న యాక్షన్ ఎంటర్‌టైనర్ 'స్లమ్ డాగ్'పై మరోసారి ఆసక్తి పెరుగుతోంది. ఈ ప్రాజెక్ట్ ప్రకటించిన సమయంలోనే విజయ్ సేతుపతి, పూరి జగన్నాథ్ కాంబినేషన్ కావడంతో ప్రేక్షకుల్లో భారీ అంచనాలు ఏర్పడ్డాయి. అయితే సినిమా నిర్మాణం అనుకున్న దానికంటే ఎక్కువ సమయం తీసుకోవడంతో విడుదల ఆలస్యమవుతూ వచ్చింది. కొంతకాలం పాటు చిత్రబృందం నుంచి ఎలాంటి అప్‌డేట్స్ లేకపోవడంతో సినిమాపై చర్చ కూడా తగ్గిపోయింది. తాజాగా మేకర్స్ మళ్లీ ప్రమోషన్ మొదలుపెట్టడంతో 'స్లమ్ డాగ్' మరోసారి వార్తల్లో నిలుస్తోంది. ఈ సినిమా నుంచి తాజాగా సీనియర్ నటి టబుకు సంబంధించిన ఫస్ట్ లుక్‌ను చిత్రబృందం విడుదల చేసింది. ఇంటెన్స్ లుక్‌లో కనిపిస్తున్న టబును 'గౌరి హెగ్డే' అనే పాత్రలో పరిచయం చేశారు. పోస్టర్‌ను పరిశీలిస్తే టబు పాత్ర సినిమాకు చాలా కీలకంగా ఉండబోతుందనే ఆసక్తి కలుగుతోంది. ఆమె పాత్ర స్వభావం, కథలో ఎలాంటి మలుపులు తీసుకురాబోతుందనే విషయాలను మాత్రం మేకర్స్ ప్రస్తుతానికి సీక్రెట్‌గా ఉంచారు. అంతేకాదు.. టబు పాత్రకు సంబంధించిన గ్లింప్స్‌ను ఆగస్టు 10న ఉదయం 11 గంటలకు విడుదల చేయనున్నట్లు చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. దీంతో ఈ గ్లింప్స్‌పై ప్రేక్షకుల్లో ఆసక్తి పెరిగింది. విజయ్ సేతుపతి, పూరి జగన్నాథ్ కాంబినేషన్‌లో వస్తున్న ఈ చిత్రం సాలిడ్ యాక్షన్ బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కుతున్నట్లు తెలుస్తోంది. పూరి జగన్నాథ్ సినిమాల్లో కనిపించే మాస్ ఎలిమెంట్స్‌కు విజయ్ సేతుపతి నటన తోడవడంతో ఈ ప్రాజెక్ట్‌పై మొదటి నుంచే మంచి బజ్ ఉంది. ఈ సినిమాను జేబీ మోషన్ పిక్చర్స్, ఛార్మి సంయుక్తంగా నిర్మిస్తున్నారు. పాన్ ఇండియా స్థాయిలో సినిమాను విడుదల చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.ఇప్పటివరకు ఆలస్యం కారణంగా సైలెంట్‌గా ఉన్న 'స్లమ్ డాగ్' నుంచి వరుస అప్‌డేట్స్ రాబోతున్నట్లు తెలుస్తోంది. టబు గ్లింప్స్‌తో మొదలైన ఈ కొత్త ప్రమోషన్ క్యాంపెయిన్.. రాబోయే రోజుల్లో మరిన్ని ఆసక్తికరమైన అప్డేట్స్‌తో సినిమాపై హైప్‌ను పెంచే అవకాశం ఉంది

# 'చెన్నై లవ్ స్టోరీ' ఓటీటీ రిలీజ్ డేట్ ఫిక్స్.. కిరణ్ అబ్బవరం మూవీ స్ట్రీమింగ్ ఎక్కడ అంటే?



టాలీవుడ్ యంగ్ హీరో కిరణ్ అబ్బవరం నటించిన లేటెస్ట్ లవ్ ఎంటర్‌టైనర్ 'చెన్నై లవ్ స్టోరీ' థియేటర్లలో మంచి స్పందన అందుకుంది. జులై 24న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ సినిమా పాజిటివ్ టాక్‌తో బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లను రాబట్టింది. 'బేబీ' సినిమాతో సక్సెస్ అందుకున్న సాయి రాజేశ్, నిర్మాత ఎస్‌కేఎన్ కాంబినేషన్‌లో వచ్చిన ఈ చిత్రం మరో విజయాన్ని ఖాతాలో వేసుకుంది. సుమారు రూ.15 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కిన 'చెన్నై లవ్ స్టోరీ' ప్రపంచవ్యాప్తంగా రూ.50 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లు సాధించినట్లు చిత్రబృందం వెల్లడించింది. థియేటర్లలో సినిమా చూసిన ప్రేక్షకుల నుంచి వచ్చిన స్పందనతో పాటు.. ఓటీటీలో ఎప్పుడు వస్తుందా అని ఎదురుచూస్తున్న వారి సంఖ్య కూడా పెరిగింది. ఈ సినిమాకు సంబంధించిన డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను ప్రముఖ ఓటీటీ సంస్థ సోనీ లివ్ సొంతం చేసుకున్నట్లు సమాచారం. ఆగస్టు 21 నుంచి ఈ సినిమా ఓటీటీలో అందుబాటులోకి వచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. అయితే అధికారిక స్ట్రీమింగ్ తేదీపై మేకర్స్ లేదా ఓటీటీ సంస్థ నుంచి స్పష్టమైన ప్రకటన రావాల్సి ఉంది. తెలుగుతో పాటు ఇతర భాషల్లోనూ 'చెన్నై లవ్ స్టోరీ' స్ట్రీమింగ్‌కు అందుబాటులోకి రానున్నట్లు సమాచారం. థియేటర్లలో మిస్ అయిన ప్రేక్షకులు, ఇప్పటికే చూసి మరోసారి సినిమా చూడాలనుకునేవారికి ఓటీటీ రిలీజ్ మంచి అవకాశంగా మారనుంది. 'చెన్నై లవ్ స్టోరీ' కథ విషయానికి వస్తే.. నివి అనే యువతి తన ప్రియుడు అజయ్‌ను పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకుంటుంది. పెళ్లికి సిద్ధమవుతున్న సమయంలో అజయ్ తనకు మరో అమ్మాయి అంటే ఇష్టమని చెప్పి ఆమెతో విడిపోతాడు. ఊహించని బ్రేకప్‌తో నివి తీవ్రంగా కుంగిపోతుంది. ఆ బాధ నుంచి బయటపడేందుకు ఆమె స్నేహితులు నివిని చెన్నైకి తీసుకెళ్తారు. కానీ అక్కడ కూడా ఆమె తన గతాన్ని మర్చిపోలేకపోతుంది. క్రమంగా మద్యానికి బానిసగా మారుతుంది. అదే సమయంలో అనుకోకుండా ఆమె జీవితంలోకి స్టీవెన్ శంకర్ అనే యువకుడు వస్తాడు. అనాథ అయిన స్టీవెన్‌కు డైరెక్టర్ కావాలన్నది కల. నివి స్నేహితుల గ్యాంగ్ అతడికి ఆశ్రయం కల్పిస్తుంది. మొదట్లో స్టీవెన్ చేసే పనులు, అతడి ప్రవర్తన నివికి చిరాకు తెప్పిస్తాయి. అయితే కాలక్రమంలో స్టీవెన్ మాటలు, అతడి ఆలోచనా విధానం నివిలో మార్పు తీసుకొస్తాయి. తన గత ప్రేమ వైఫల్యం నుంచి నెమ్మదిగా బయటపడిన నివి.. స్టీవెన్‌కు దగ్గరవుతుంది. ఇద్దరి మధ్య ప్రేమ మొదలవుతుంది. అయితే అప్పుడే నివి గతం మరోసారి ఆమె ముందుకు వస్తుంది. అజయ్ మళ్లీ ఆమె జీవితంలోకి ఎందుకు వచ్చాడు? నివి, స్టీవెన్‌ల ప్రేమకు ఎలాంటి సమస్యలు ఎదురయ్యాయి? చివరకు నివి ఎవరిని పెళ్లి చేసుకుంది? అనే అంశాలతో కథ ఆసక్తికరంగా సాగుతుంది. ఈ చిత్రంలో కిరణ్ అబ్బవరం సరసన శ్రీ గౌరీ ప్రియ హీరోయిన్‌గా నటించారు. త్రిగుణ్, దేవీ ప్రసాద్, సిరి హన్మంతు, పి. వాసు తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఈ సినిమాతో రవి నంబూరి దర్శకుడిగా పరిచయం అయ్యారు.

Printer, publisher and Owned by DUVVALA SHEKAR YADAV, Published from PLOT NO, 427, H NO 6-1-4, PRASHANTH NAGAR, MIYAPUR, HYDERABAD, TELANGANA - 500049.
Printed from NALIVELI EXPRESS, MAIN ROAD, PATTIKONDA, KURNOOL, ANDHRA PRADESH - 518380. Editor: DUVVALA SHEKAR YADAV, PRGI NO TGTEL/25/A2223